# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

09.01.2026 శుక్రవారం Friday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 186 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789




# ఉపాధి పథకం రద్దు దుర్మార్గ చర్య

పేదల పొట్టకొట్టే యత్నం చేసిన మోడీ

అధికారం ఉందని మోడీ ఇష్టారీతి నిర్ణయాలు

## పంచాయితీ ఎన్నికల మాదిరే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం

### ఉపాధితో పేదరిక నిర్మూలనకు అడుగులు

### కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

> పేదలపై కక్షతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్నే మారుస్తారాగ అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే అంగీకరించం అని అన్నారు.

**హైదరాబాద్, జనవరి 8:** మెజారిటీ ఉందని చట్టసభలను వినియోగించి పేదలను అణచివేస్తామంటే కుదరదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. అధికారం ఉందని మోదీ ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే అంగీకరించమన్నారు. ఉపాధి హామీని నిర్వీర్యం చేసే కుట్రను అడ్డుకోవాల్సిన సమయమిదన్నారు. ఈ పథకంతో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది.

మిగతా 2 లో



02

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

చిన్నారులను ప్రీ ప్రైమరీ పాఠశాలలకు రవాణా సౌకర్యం

తెలంగాణలో విద్యా విధానంపై సీఎం రేవంత్ వివరణ



అవినీతి కేసుల్లో సుప్రీం కోర్టు

## కీలక తీర్పు

హైకోర్టు ఇచ్చిన తీర్పు రద్దు

.. వివరాలు 2లో

# జనగణనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ విడుదల

ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30వరకు గణన ప్రక్రియ



2

జనగణనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కేంద్ర హోం శాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమై.. సెప్టెంబర్ 30వ తేదీతో ఈ ప్రక్రియ ముగియనుంది.

# మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ సన్నద్ధం

- మరోమారు ప్రజల్లోకి వెళ్లేలా ప్రణాళికలు
- ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలకు ప్లాన్
- ఫిబ్రవరి 3 నుంచి 9 వరకు సభల నిర్వహణ
- సభల నిర్వహణ బాధ్యత మంత్రి పొంగులేటికి అప్పగింత




**హైదరాబాద్, జనవరి 8:** మూడు దశల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ సత్తా చాటింది. మరికొన్ని రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం ప్రభంజనం సృష్టించాలని కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టే లక్ష్యంతో అధికార కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని 9 ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనుంది. ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకు ఈ బహిరంగ సభలు నిర్వహించాలని తేదీలను ఖరారు చేసింది. ఈ బహిరంగ సభల సమన్వయ బాధ్యతను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించింది.

మిగతా 2 లో

## రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది?

- మరోమారు రేవంత్‌పై కేటీఆర్ ధ్వజం



3

## చెట్టును ఢీకొన్న కారు

నలుగురు విద్యార్థులు మృతి

మోకిల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

మరొకరి పరిస్థితి విషమం



2



## భారత్‌పై పేలనున్న మరో బాంబ్

ఏకంగా 500 శాతం సుంకాల విధింపునకు రెడీ

బిల్లును సిద్ధం చేసిన అమెరికా

.. వివరాలు 4లో

# మహిళా మంత్రులకు కేసీఆర్ ఆత్మీయ స్వాగతం



- చీరసారెతో దంపతుల సత్కారం
- యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న కేసీఆర్
- మేడారం ఆహ్వాన పత్రిక అందజేసిన మంత్రులు సీతక్క, కొండా సురేఖ

3

ఎర్రవెల్లిలోని తన నివాసానికి వచ్చిన మహిళా మంత్రులను కేసీఆర్ ఆత్మీయంగా పలకరించారు. అతిథి మర్యాదలతో పసుపు, కుంకుమ, చీర, తాంబూలాలతో సత్కరించారు.

## కృష్ణా జలాలపై రాజకీయాలు

- పాలమూరు-రంగారెడ్డికి విభజన చట్టంలో ప్రతిపాదన ఏది
- 229 టీఎంసీలు చాలని కేసీఆర్ సంతకం పెట్టలేదా?
- బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు

3



## హెచ్‌టీ పత్తి విత్తనాలను అడ్డుకోండి



- రాష్ట్రంలోకి రాకుండా చర్యలు తీసుకోండి
- టాస్క్‌ఫోర్స్ టీమ్‌లతో నిఘా ఏర్పాటు
- అధికారులకు మంత్రి తుమ్మల దిశానిర్దేశం

.. వివరాలు 2లో

రాష్ట్రంలో అనధికారకంగా, అనుమతిలేని పత్తి విత్తనాల ప్యాకెట్ల అమ్మకాలను అరికట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుమతిలేని హెచ్‌టీ పత్తి విత్తనాలను రాష్ట్రంలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## నకిలీ ప్రభుత్వ ఉద్యోగాలతో మోసం

- ఆరు రాష్ట్రాల్లో ఈడీ దాడులు
- మండిపడ్డ బెంగాల్ సీఎం మమత



4

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI
కరీంనగర్
శుక్రవారం
9 జనవరి 2026



# జనగణనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**న్యూఢిల్లీ, జనవరి 8:** దేశవ్యాప్తంగా జనగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జనగణన తొలి దశగా ఇళ్ల గణన ప్రక్రియను చేపట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమై.. సెప్టెంబర్ 30వ తేదీతో ఈ ప్రక్రియ ముగియనుంది. దేశంలోని ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతంలో కనీసం 30 రోజులపాటు ఈ ప్రక్రియను నిర్వహించనుంది. హౌస్ లిస్టింగ్‌లో భాగంగా అన్ని రకాల ఇళ్లు, నివాసాలు, భవనాలు, నిర్మాణాల వివరాలను సేకరించనున్నారు. దేశంలో ప్రతి పదేళ్లకు ఒకసారి జనగణన నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. 2021లో ఈ జనగణన ప్రక్రియను నిర్వహించాల్సి ఉంది. కానీ కొవిడ్ కారణంగా.. ఈ ప్రక్రియను వాయిదా వేశారు. తాజాగా ఈ జనన గణన ప్రక్రియను నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. అయితే ఈ ప్రక్రియను రెండు దశల్లో నిర్వహించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది. తొలి దశలో ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు జరగనుంది. ఇక రెండో దశలో జనాభా లెక్కల సేకరణ వచ్చే ఏడాది అంటే.. 2027 ఫిబ్రవరి నుంచి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ జనాభా లెక్కలు పూర్తిగా డిజిటల్ రూపంలో చేయనుంది. ఈ జనగణనతోపాటే కులగణనను సైతం చేపట్టాలని ఇప్పటికే కేంద్రం నిర్ణయించింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రంలో కులగణన ప్రక్రియను చేపట్టి.. పూర్తి చేసింది. దీనిని ఆధారంగా చేసుకుని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేపడుతుందంటూ మోదీ ప్రభుత్వంపై ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ విమర్శలు సంధిస్తున్న సంగతి తెలిసిందే.

# చెట్టును ఢీకొన్న స్పోర్ట్స్ కారు

**నలుగురు విద్యార్థులు మృతి.. మోకిల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం**



**రంగారెడ్డి, జనవరి 8:** రంగారెడ్డి జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టి బోల్తాపడటంతో నలుగురు విద్యార్థులు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. హైదరాబాద్ ఇక్ఫాయి యూనివర్సిటీ విద్యార్థులు శ్రీ నిఖిల్, సూర్యతేజ, సుమిత్, రోహిత్, నక్షత్ర కలిసి కోకాపేటలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఓ స్నేహితుడిని డ్రాప్ చేసి తిరిగి మోకిల నుండి హైదరాబాద్ నగరానికి వస్తుండగా గురువారం తెల్లవారుజామున రంగారెడ్డి జిల్లా మోకిల పరిధిలోని మిర్జాగూడ వద్ద కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టింది.. కారు వేగం ఎక్కువగా ఉండటంతో అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టింది. దీంతో వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. నక్షత్ర అనే యువతికి తీవ్రగాయాలయ్యాయి. అప్రమత్తమైన స్థానికులు వెంటనే యువతిని అత్యవసర చికిత్స ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘోర ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

# నిలకడగా సోనియా ఆరోగ్యం

**న్యూఢిల్లీ,జనవరి 8:** కాంగ్రెస్ పార్టీ ఛైర్‌పర్సన్, సీనియర్ నేత సోనియాగాంధీ ఆరోగ్యం నిలకడగా ఉందని సర్ గంగారామ్ ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ అజరు స్వరూప్ గురువారం వెల్లడించారు. సోనియాగాంధీ ఢిల్లీలో గాలికాలుష్యం వల్ల శ్వాసకోశ సమస్యలతో బాధపడుతూ చికిత్స కోసం సోమవారం రాత్రి సర్ గంగారామ్ ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆమె చికిత్సకు స్పందిస్తున్నారని, కోలుకుంటున్నారని అజరు స్వరూప్ ఆమె ఆరోగ్యానికి సంబంధించిన సమాచారాన్ని వెల్లడించారు.

# అవినీతి కేసుల్లో సుప్రీం కోర్టు కీలక తీర్పు

**హైకోర్టు ఇచ్చిన తీర్పు రద్దు**

**న్యూఢిల్లీ,జనవరి 8 :** ఆంధ్రప్రదేశ్‌లో 2016-2020 మధ్య కాలంలో ప్రభుత్వ ఉద్యోగులపై నమోదైన ఆదాయానికి మించిన ఆస్తుల అవినీతి కేసుల్లో సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. అవినీతి నిరోధక చట్టం కింద నమోదైన 13 ఎఫ్ఐఆర్‌లను రద్దు చేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఏపీ విభజన తర్వాత విజయవాడలోని ఏసీబీ సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్‌ను ప్రత్యేక పోలీస్ స్టేషన్‌గా అధికారికంగా నోట్గి÷ చేయలేదన్న టెక్నికల్ కారణంతో హైకోర్టు ఆ ఎఫ్ఐఆర్‌లను కొట్టివేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన కేసులో హైకోర్టు ఆదేశాన్ని సుప్రీంకోర్టు రద్దు చేస్తూ, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. కేసులో ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్దార్థ లూథ్రా, సిద్ధార్థ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. ఇలాంటి టెక్నికల్ కారణాలతో దేశవ్యాప్తంగా అనేక అవినీతి కేసులు హైకోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో ఈ తీర్పు మైలురాయిగా నిలుస్తుంది.

# ఏసీబీకి పట్టుబడ్డ ఎస్ఐ

**వరంగల్,జనవరి 8:** రాష్ట్రంలో ప్రతి రోజూ ఏదో ఒక చోట ప్రభుత్వ అధికారులు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడుతున్నారు. గురువారం వరంగల్ కేయూసీ సబ్ ఇన్‌స్పెక్టర్ పి. శ్రీకాంత్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇటీవల ఒక కేసులో పట్టుబడ్డ వ్యక్తి తనపై వెంటనే చార్జ్‌షీట్ నమోదు చేసి పట్టుకున్న వాహనాన్ని, మొబైల్ ఫోన్‌ను తనకు అప్పగించాలని ప్రైవేట్ డ్రైవర్ ద్వారా ఎస్సైను సంప్రదించాడు. దీంతో లంచం డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. గురువారం కేయూ జంక్షన్ వద్ద రూ. 15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు చేసి ప్రైవేట్ డ్రైవర్‌ను, ఎస్సైను పట్టుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి వరంగల్ ఏసీబీ కోర్టు ఎదుట హాజరు పరిచారు.

# ఉపాధి పథకం రద్దు దుర్మార్గ చర్య

మొదటి పేజీ తరువాయి



2024 ఎన్నికల్లో 400 సీట్లు ఇవ్వాలని భాజపా నేతలు ప్రచారం చేశారు. అన్ని సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్నే మార్చేసేవారు. తద్వారా పేదల హక్కులను కాలరాయాలని చూశారు. కార్పొరేట్లకు దేశాన్ని అప్పగించే ప్రయత్నం చేశారు. ప్రజలను కాంగ్రెస్ అప్రమత్తం చేయడంతో భాజపా 240 సీట్ల వద్ద ఆగిపోయింది. దీంతో రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన వాయిదా పడింది. ఓట్లను తొలగించేందుకు ఎస్ఐఆర్ తీసుకొచ్చారు. దీని వెనుక పెద్ద కుట్ర ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉపాధి హామీ పథకం వల్ల వెట్టిచాకిరి ఆగిపోయిందని, గ్రామాల నుంచి వలసలు తగ్గాయన్నారు. అలాగే పనికితగ్గ వేతనం డిమాండ్ చేసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దేశంలో 80 శాతం మంది ఈ ఉపాధి హామీపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. పథకం పేరు మార్పు వెనుక ప్రధాని మోదీ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. ఎస్ఐఆర్ వెనుక పెద్ద కుట్ర ఉందని.. వీబీ జీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్) చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. ఉపాధి హామీని రద్దు చేస్తే మళ్లీ వలసలు ప్రారంభ మవుతాయని హెచ్చరించారు. కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకు, అదానీ-అంబానీలకు ప్రజలను కూలీలుగా మార్చేందుకు ఉపాధి హామీని రద్దు చేస్తున్నారని విమర్శించారు. వికసిత్ భారత్ కాదు.. సంక్షోభ భారత్‌ను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. నల్ల చట్టాల విషయంలో క్షమాపణ చెప్పే వరకు వదల్లేదని.. ఇప్పుడు ఉపాధి హామీ విషయంలోనూ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తల పాత్రను ముఖ్యమంత్రి రేవంత్ కొనియాడారు. కార్యకర్తల కష్టం, త్యాగాలతోనే అధికారంలో ఉన్నామని.. వచ్చిన పదవులన్నీ కార్యకర్తలు ఇచ్చినవేనని చెప్పారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో 66 శాతంపైగా కాంగ్రెస్ గెలిచిందని, మున్సిపల్ ఎన్నికల్లోనూ గెలవాలని ధీమా వ్యక్తం చేశారు. కష్టపడినవాడు ఎప్పుడూ నష్టపోడని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులంతా కష్టపడి పైకొచ్చినవారేనని, పార్టీ అవకాశం ఇస్తే తనతోపాటు ఎవరికైనా గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం



- చిన్నారులను ప్రీ ప్రైమరీ పాఠశాలలకు రవాణా సౌకర్యం
- తెలంగాణలో విద్యా విధానంపై సిఎం రేవంత్ వివరణ
- హిమాచల్ విద్యామంత్రి రోహిత్ కుమార్ భేటీలో వివరాలు వెల్లడి

**హైదరాబాద్, జనవరి 8:** ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే ప్రీ ప్రైమరీ విద్యా విధానాన్ని త్వరలో తెలంగాణలో అమలు చేయనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హిమాచల్‌ప్రదేశ్ విద్యా శాఖ మంత్రి రోహిత్ కుమార్క గురువారం సిఎం రేవంత్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఇక్కడి విద్యావిధానంపై వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులను ప్రీ ప్రైమరీ పాఠశాలలకు తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యాన్ని సైతం కల్పించే యోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయనకు రేవంత్ రెడ్డి వివరించారు. తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని హిమాచల్‌ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ కుమార్‌తో కూడిన ఉన్నతాధికారుల బృందం కలిసింది. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న విద్యా విధానాన్ని సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి రోహిత్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దుతున్నట్లు ఈ సందర్భంగా సీఎం రేవంత్ వివరించారు. ప్రతి నియోజకవర్గంలో ఏటీసీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మల్లెపల్లిలోని ఐటీఐని సందర్శించాలని మంత్రి రోహిత్ కుమార్‌కు ముఖ్యమంత్రి సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణలో అమలు కానున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంపై రోహిత్ కుమార్ ఆసక్తి కనబరిచారు. స్కూళ్ల ఏర్పాటుకు సంబంధించి.. సమగ్ర నివేదికను తమకు అందించాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌ను హిమాచల్ ప్రదేశ్ మంత్రి కోరారు. అలాగే ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్ట పరిచేందుకు రేవంత్ రెడ్డి విజన్‌ను రోహిత్ కుమార్ అభినందనలతో ముంచెత్తారు. ÷ాష్ట్ర విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న సంస్కరణలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు వివరాలను హిమాచల్‌ప్రదేశ్ మంత్రికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ వివరించారు. 25 ఎకరాల సువిశాల స్థలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఒకే చోట మినీ యూనివర్సిటీ తరహాలో రూ200 కోట్లతో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు సోదాహరణతో రోహిత్ కుమార్‌కు ముఖ్యమంత్రి వివరించారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ తరహాలో త్వరలో తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకురానున్నట్లు ఆయనకు సీఎం రేవంత్ వివరించారు. అందుకు సంబంధించి ఒక కమిటీని నియమించామని.. త్వరలోనే పాలసీని తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ విద్యాశాఖ కమిషనర్ యోగితా రాణా, పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డితోపాటు హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ సన్నద్ధం

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో మున్సిపల్ ఎన్నికలపైనా చర్చించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ పరిధిలో గెలుపు బాధ్యతలు తీసుకునేలా దిశానిర్దేశం చేశారు. వీటిని పర్యవేక్షించే బాధ్యతను రాష్ట్ర పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కట్టబెట్టింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు వేదికగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. మండలాల్లో సైతం ఈ సభలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఒక మండలం బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదంటూ ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్‌ఎస్, బీజేపీలు ఆరోపిస్తున్నాయి. అలాగే ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి ప్రాజెక్టులు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోందని.. ఈ వ్యవహారంలో రేవంత్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ బీఆర్‌ఎస్ పార్టీ అగ్రనేతలు వరుసగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విమర్శలు తిప్పికొట్టేందుకు ఈ భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అంతేకాకుండా ఈ సభల వేదిక మీద నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత.. ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహాలక్ష్మి తదితర పథకాలు అమలును వివరించడం ద్వారా ప్రతిపక్ష విమర్శలు తిప్పికొట్ట వచ్చనే లక్ష్యంలో ఈ కీలక నిర్ణయాన్ని ఆ పార్టీ తీసుకుంది. అంతేకాకుండా.. ఆయా జిల్లాల్లోని స్థానిక సమస్యలతోపాటు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసే దిశగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందంటూ ఈ సందర్భంగా ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇంకోవైపు రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వ తీరును ఎండగడతామంటూ బీఆర్‌ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఇందుకోసం భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామంటూ ఆయన ఇప్పటికే మీడియా వేదికగా స్పష్టమైన ప్రకటన చేశారు. అలాంటి వేళ బీఆర్‌ఎస్ పార్టీ కంటే ముందే భారీ బహిరంగ సభలు నిర్వహించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఆ దిశగా ఆ పార్టీ అగ్రనాయకత్వం వడివడిగా అడుగులు వేస్తోంది.



# హెచ్‌టీ పత్తి విత్తనాలను అడ్డుకోండి

- రాష్ట్రంలోకి రాకుండా చర్యలు తీసుకోండి
- టాస్క్‌ఫోర్స్ టీమ్‌లతో నిఘా ఏర్పాటు
- అధికారులకు మంత్రి తుమ్మల దిశానిర్దేశం





**హైదరాబాద్, జనవరి 8:** రాష్ట్రంలో అనధికారకంగా, అనుమతిలేని పత్తి విత్తనాల ప్యాకెట్ల అమ్మకాలను అరికట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. పత్తి విత్తనాల ప్యాకేట్లపై వ్యవసాయశాఖ సంచాలకులతో సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ అనుమతిలేని హెచ్‌టి పత్తి విత్తనాలను రాష్ట్రంలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పత్తి రకాన్ని అమెరికాకు చెందిన మోన్సాంటో కంపెనీ కనుగొన్నప్పటికి, ఫీల్డ్ ట్రయల్స్ లో ఫెయిల్ అవడం మరియు దీనివలన పర్యావరణానికి కలిగే అనర్థాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఈ పత్తి రకానికి అనుమతులు ఇవ్వలేదని మంత్రిగారు తెలిపారు. అయినప్పటికి కొందరు దళారులు తమ ప్రయోజనాల కోసం రైతులకు ఊ÷ పత్తి విత్తనాలను అనధికారకంగా రైతులకు అంటగడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 20 అధీకృత పత్తి విత్తన కంపెనీలు విత్తనోత్పత్తి చేస్తుండగా, ప్రభుత్వం సర్టి÷డ్ చేసిన మరో 40 వివిధ కంపెనీలు రాష్ట్రానికి పత్తి విత్తన ప్యాకెట్లను సరఫరా చేస్తున్నాయన్నారు. గత సంవత్సరం ఈ కంపెనీల ద్వారా సరఫరా అయిన 1.10 కోట్ల పత్తి విత్తన ప్యాకెట్లను రైతుల కొనుగోలు చేశారన్నారు. కొందరు దళారులు కేంద్ర ప్రభుత్వం బ్యాన్ చేసిన హెచ్‌టి విత్తనాలతో పాటు కల్తీ విత్తనాలను మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలోని రైతులకు అమ్ముతున్నట్టు గుర్తించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 52 లక్షల ఎకరాలలో పత్తి సాగయ్యే అవకాశం ఉందని, దీనిని ఆసరా చేసుకొని దళారులు ఊ÷ విత్తనాలు మరియు కల్తీ విత్తనాలను రాష్ట్రంలోకి తెచ్చే అవకాశం ఉన్నందున, ఈ నెల నుంచే సరిహద్దు ప్రాంతాలలో టాస్క్ ఫోర్స్ టీంలను ఏర్పాటు చేసిన పత్తి విత్తనాల అక్రమ రవాణాలను అరికట్టే విధంగా నిఘా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా కో-మార్కెటింగ్ కు సంబంధించి విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ రకం పత్తి విత్తనాలను రైతులు కొనకుండా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా కలుపును తట్టుకుంటుందని, అధిక దిగుబడి వస్తుందని పత్తి విత్తనాలను కొనవద్దని ఈ సందర్భంగా మంత్రి రైతులను కోరారు. ఈ విత్తనాలను వాడటం వలన అధికంగా కలుపు మందు వాడాల్సి వస్తుందని, దీంతో పర్యావరణానికి హాని కలగడంతోపాటు జీవ వైవిధ్యం దెబ్బతిని, ఇతర పత్తి హైబ్రిడ్ లు కూడా కలుషితం అవుతాయని వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సంచాలకులు డా.గోపితో పాటు వ్యవసాయశాఖ అధికారులు మరియు విత్తన కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కృష్ణా జలాలపై పదేపదే రాజకీయాలు



- పాలమూరు-రంగారెడ్డికి విభజన చట్టంలో ప్రతిపాదన ఏదీ
- 229 టీఎంసీలు చాలని కేసీఆర్ సంతకం పెట్టలేదా?
- బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు

**కరీంనగర్, జనవరి 8:** కృష్ణా జలాల అంశంలో ప్రజలను కేసీఆర్ పదేపదే మోసం చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 571 టీఎంసీలు రావాల్సి ఉంటే.. 299 టీఎంసీలకే ఆయన ఎందుకు అంగీకారం తెలిపారని ప్రశ్నించారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించినప్పుడు ఎవరూ స్పందించ లేదన్నారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నదీ జలాల అంశాన్ని తెరపైకి తెచ్చాయని మండిపడ్డారు.. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను పూర్తిగా వాడుకోలేదు. అవసరం ఉన్నప్పటికీ వినియోగించుకోలేదు. అప్పటికే నిర్మాణంలో ఉన్నవాటికి అభ్యంతరం చెప్పొద్దని ఏపీ పునర్విభజన చట్టంలో ఉంది. ఆ చట్టంలో పాలమూరు-రంగారెడ్డికి పేరే లేదు. పోతిరెడ్డిపాడు ద్వారా 4 టీఎంసీల నీటిని ఏపీకి తరలించారు. దీన్ని గతంలో అడ్డుకోలేదు. కాంగ్రెస్, కేసీఆర్ చేసిన మోసాలు చూస్తే నాకు ఆశ్చర్యం వేసిందని బండి సంజయ్ అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి, కృష్ణా జలాల విషయంలో రెండు రాష్ట్రాల్లో చర్చ జరుగుతుంది.. ప్రజల దృష్టి మరల్చడానికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామా ఆడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ముఖ్యమంత్రి ఇరిగేషన్ విషయంలో అసెంబ్లీ వేదికగా పచ్చి అబద్ధాలు మాట్లాడారన్నారు. మేము నదీజలాలపై కొట్లాడినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఫీల్డ్ లో లేదు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అండగా ఉందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ తామే ప్రారంభించామని కాంగ్రెస్ అంటోంది.. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పాలమూరు రంగారెడ్డి పేరు ఎందుకు లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి ఇది మరణశాసనం. వాళ్లే జాతీయ హోదా ఇవ్వలేదు అని లొల్లి చేస్తున్నారన్నారు. రీ ఆర్గనైజ్ యాక్ట్ లో 6 ప్రాజెక్ట్ లు మాత్రమే ఉన్నాయి.. పునర్విభజన చట్టంలో లేని పాలమూరు ప్రాజెక్ట్ కు జాతీయ హోదా ఎలా ఇస్తారు..? అని నిలదీశారు. కృష్ణా జలాల విషయంలో అన్యాయం జరిగిందన్నారు.. పోతిరెడ్డిపాడు విషయంలో ఆ రెండు పార్టీలు నోరు మెదపలేదు. కేసీఆర్ ప్రకటనలకు పరిమితం అయ్యారని బండి సంజయ్ అన్నారు.. కృష్ణా నది మీ జాగీరా? అణు బాంబు అయితా అన్నాడు కేసీఆర్.. అణుబాంబు కాదు తోక పటాక్ కూడా కాలేదు. ఉమాభారతి సమక్షంలో జరిగిన మీటింగ్ లో 299 టిఎంసిలు కృష్ణా నదిలో వాటా చాలు అన్నారు. దానికి కేసీఆర్ వద్ద సమాచారం లేదు. తెలంగాణకు కృష్ణా జలాల్లో అన్యాయం చేసింది కేసీఆర్? ఈ విషయాన్ని నేనే బయట పెట్టాను.. వెంటనే నేను అన్నది తప్పు అన్నారు కేసీఆర్. ఆంధ్ర వాళ్ళతో కమిట్ అయ్యి.. ఇక్కడ ఉల్టా డైలాగులు కొట్టారు. కాళేశ్వరం అని రూ. లక్ష కోట్లు మింగి కూలేశ్వరం కట్టారు. రెండవ దఫాలో కృష్ణా మీద కన్నేసి.. పాలమూరు రంగారెడ్డి కి సిద్ధమయ్యారు. జగన్ ప్రగతి భవన్ కి వచ్చారు.. ఇద్దరూ కలిసిన విషయం ఫార్మాలిటీ అన్నారు.. ఆనాడు నేను ప్రశ్నిస్తే నన్ను విమర్శించారు. వెంటనే బేసిన్లు లేవు భేషజాలు లేవు అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల జరుగుతుంటే ఆపలేదు. రోజా ఇంటికి పోయి రొయ్యల కూర చేపల పులుసు తిని వచ్చారు. రాయలసీమను రత్నాల సీమ చేస్తా అని చెప్పి.. పెద్దన్న పాత్ర పోషిస్తా అన్నారు. కవిత కూడా ఆ రోజు పట్టుబట్టలు పెట్టారు. ఆరోజు జరిగిన సమావేశంలో ఏమి జరిగిందో కవిత బయటపెట్టాలని బండి డిమాండ్ చేశారు. బీజేపీ అండ ఉంది. కవిత దావత్ వద్దన్నదని నాకు సమాచారం ఉంది. ఇప్పుడు చెప్పాలి? రోజా ఇంట్లో నాన్ వెజ్ తిని తిరుమల యాత్ర రద్దు చేసుకున్నారు. రాయలసీమ ఎత్తిపోతల విషయంలో అన్యాయాన్ని నిరసిస్తూ మేము ఇళ్లపై నల్లజెండాలు ఎగరవేశాం.. అని సంజయ్ వెల్లడించారు.

# రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది?

## మరోమారు రేంవత్‌పై కేటీఆర్ ధ్వజం



హైదరాబాద్, జనవరి 8: కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో శేరిలింగపల్లి నియోకవర్గానికి చెందిన పలువురు నాయకులు వివిధ పార్టీల నుంచి వచ్చి బీఆర్ఎస్‌లో చేరారు. కేటీఆర్ వారికి స్వయంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సర్కారు ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఒక్క హామీని కూడా ఈ రేవంత్ సర్కారు నెరవేర్చలేదని కేటీఆర్ విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఉద్యోగాల ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడి పోయినయని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి ఇయ్యకుండా నిరుద్యోగులను మోసం చేసింద్రని ఆరోపించారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు విద్యార్థులు రోడ్లపైకి వస్తున్నారని కేటీఆర్ చెప్పారు. నిన్న దిల్‌సుఖ్‌నగర్‌లో, ఇవాళ అశోక్‌నగర్‌లో విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని అన్నారు. జాబ్ నోటిఫికేషన్‌లు ఎక్కడ రాహుల్‌గాంధీ అని ప్రశ్నిస్తున్నారని తెలిపారు. జీహెచ్ఎంసీ ఎన్నికల సెమ్గీ÷నైల్ లాంటివని, ఈ ఎన్నికల్లో చాకుల్లాంటి కుర్రోళ్లను అభ్యర్థులుగా నిలబెడుతామని, గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

# నిరుద్యోగులపై దమనకాండ దారుణం

## ఆందోళన చేస్తున్న వారిపై పోలీసుల దాష్టీకం
## జాబ్ క్యాలెండర్ పేరుతో మోసం చేసిన రేవంత్
## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



**హైదరాబాద్, జనవరి 8:** నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లపై రేవంత్ సర్కారు సాగిస్తున్న దమన కాండపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా మండిపడ్డారు. నిన్న దిల్‌సుఖ్‌నగర్, నేడు అశోక్ నగర్‌లో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నిరుద్యోగులపై పోలీసులు క్రూరంగా విరుచుకుపడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికలకు ముందు అశోక్ నగర్ లైబ్రరీ చుట్టూ చక్కర్లు కొట్టి పొర్లుదండాలు పెట్టి నిరుద్యోగులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకున్నారు. వారి ఉద్యోగ కాంక్షను ఆసరా చేసుకొని, వారిని కాంగ్రెస్ కార్యకర్తలుగా మార్చుకొని ఇంటింటికి తిప్పి ప్రచారానికి వాడుకుని.. అధికార పీఠం ఎక్కగానే అదే నిరుద్యోగ గొంతులపై ఉక్కు పాదం మోపి తొక్కుతున్నారని హరీష్ రావు ఆరోపించారు. ఇవాళ తెలంగాణలో నిరంకుశత్వం రాజ్యమేలుతున్నది. పోలీసు రాజ్యం నడుస్తున్నది. ఓడ దాటే దాకా ఓడ మల్లన్న, ఓడ దాటినాక బోడ మల్లన్న అన్నట్లు ఇప్పుడు నిరుద్యోగులకు లాఠీ చార్జీలు, అరెస్టులు, సంకెళ్లను బహుమతిగా ఇస్తున్నారని హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేశారు. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేశారని మండిపడ్డారు. రెండేళ్లలో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నవు..నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నవు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నవని సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రంథాలయాల్లో పోలీసులు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిది. ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఈ రోజు గాయపడిన ప్రతి నిరుద్యోగికి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పి తీరాలి. దాడికి బాధ్యులైన పోలీసు అధికారులపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. నిర్బంధాలను ఆపి నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. నిరుద్యోగులను లాకప్ హింసకు గురిచేసినా, బెదిరింపులకు పాల్పడినా బిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. అరెస్టు చేసిన నిరుద్యోగ సోదరులను భేషరతుగా తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.



# మహిళా మంత్రులకు కేసీఆర్ ఆత్మీయ స్వాగతం

## చీరసారెతో దంపతుల సత్కారం
## యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న కెసిఆర్
## మేడారం ఆహ్వాన పత్రిక అందచేసిన మంత్రులు

**గజ్వేల్, జనవరి 8 :** ఎర్రవెల్లిలోని తన నివాసానికి వచ్చిన మహిళా మంత్రులను భారత రాష్ట్రసమితి అధినేత కేసీఆర్ ఆత్మీయంగా పలకరించారు. అతిథి మర్యాదలతో పసుపు, కుంకుమ, చీర, తాంబూలాలతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ గురువారం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి.. మేడారం జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. మేడారం ప్రసాదం అందజేసి.. మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న జాతరను సందర్శించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా.. తన ఇంటికి వచ్చిన ఆడబిడ్డలను ఆత్మీయంగా పలకరించి.. సాదరంగా ఆహ్వానించిన కేసీఆర్ దంపతులు సాంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. కేసీఆర్ దంపతులు ఇచ్చిన తేనీటి విందు స్వీకరించిన మంత్రులు.. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత, ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న మహిళా మంత్రులకు మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ ఆహ్వానం పలికారు. తన ఇంటికి వచ్చిన రాష్ట్ర మహిళా మంత్రులను 'బాగున్నరా అమ్మ' అంటూ ఆత్మీయంగా పలకరించారు. వారికి సాదర స్వాగతం పలికారు. కేసీఆర్, ఆయన సతీమణి శోభమ్మ వారికి అతిథి మర్యాదలు చేశారు. సంప్రదాయం ప్రకారం పసుపు కుంకుమలు, చీర, తాంబూలాలతో ఆ ఆడబిడ్డలను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా మేడారం ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ దంపతులు అందించిన తేనీటి విందును మహిళా మంత్రులు స్వీకరించారు. కాసేపు పరస్పర యోగక్షేమాల గురించి వారు మాట్లాడుకున్నారు. ఇష్టాగోష్టి అనంతరం మహిళా మంత్రులు తిరుగు ప్రయాణం అయ్యారు. అంతకుముందు మహిళా మంత్రులు ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసం దగ్గర వాహనాలు దిగగానే మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ వారికి పుష్పగుచ్ఛాలు అందించి సాదరంగా ఆహ్వానించారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో సిట్ దూకుడు

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విచారణ

**హైదరాబాద్,జనవరి 8:** తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తు మరింత ఊపందుకుంది. ఫోన్లు ట్యాప్ చేసిన ఆరోపణలపై సిట్ దూకుడుగా విచారణ చేపడుతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసిన సిట్.. వారిని విచారిస్తోంది. ఇందులో భాగంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గురువారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. గతేడాది నవంబర్ 17న కూడా ఆయన సిట్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. తాజాగా మరోసారి నోటీసు అందడంతో జైపాల్ యాదవ్ విచారణకు రాగా.. సిట్ అధికారులు ఈ కేసుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఈ కేసులో నిందితుడైన అడిషనల్ ఎస్పీ తిరుపతన్న, జైపాల్ యాదవ్ మధ్య ఫోన్ సంభాషణలు జరిగినట్లు సిట్ గుర్తించింది. దర్యాప్తులో భాగంగా.. ఒక కేసులో భార్యాభర్తల మధ్య తలెత్తిన సమస్యపై తిరుపతన్నతో మాట్లాడినట్లు జైపాల్ యాదవ్ వాంగ్మూలం ఇచ్చారు. అయితే సిట్ అధికారులు ఎన్నికల సమయంలో జరిగిన ఈ కాల్స్, సంభాషణలపై లోతుగా విచారించారు. జైపాల్ యాదవ్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసినట్లు సమాచారం. అలాగే ఈ కేసులో మరో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యనూ సిట్ విచారించనుంది. ఇటీవల సిట్ జారీ చేసిన నోటీసుల్లో భాగంగా ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలతోపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి కూడా విచారణకు హాజరు కానున్నారు. బీఆర్ఎస్ హయాంలో కొండల్ రెడ్డి ఫోన్ ట్యాప్ అయినట్లు దర్యాప్తులో తేలడంతో ఆయనను సాక్షిగా పిలిచినట్లు తెలుస్తోంది.



# సీపీఐ వందేళ్ల ప్రస్థానంపై ఖమ్మంలో సభలు

జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ వెల్లడి

**ఖమ్మం, జనవరి 8:** సిపిఐ వందేళ్ల ప్రస్థానం పురస్కరించుకుని ఖమ్మం నగరంలో ఈ నెల 18వ తేదీన సీపీఐ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ తెలిపారు. సీపీఐ జాతీయ నాయకులంతా ఈ బహిరంగ సభలో పాల్గొంటారని పేర్కొన్నారు. 18వ తేదీన నగరంలో భారీ ర్యాలీ నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సంఘీభావంగా ఈ ర్యాలీలో పాల్గొంటారని పేర్కొన్నారు. గురువారం ఖమ్మం జిల్లాలో రామకృష్ణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌కు వెళ్లారు. అక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ..సీపీఐ ఆవిర్భావం నుంచి పోరాటాల పంథా కొనసాగించిందని తెలిపారు. పేదలు, కార్మికుల హక్కుల కోసం ఎంతోమంది జైలుకు వెళ్లారని అన్నారు. దేశం కోసం సీపీఐ ఎన్నో త్యాగాలు చేసిందని ప్రస్తావించారు. వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పోరాటాల గడ్డ ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ నెల 19, 20, 21 తేదీల్లో ఖమ్మంలో జాతీయ కౌన్సిల్ సమావేశం ఉంటుందని తెలిపారు. 20వ తేదీ వామపక్ష పార్టీల జాతీయ నాయకులు ఆహ్వానించి సెమినార్ ఏర్పాటు చేశామని అన్నారు. 18వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరిగే ఈ సెమినార్‌కు ఎనలేని ప్రాధాన్యత ఉందని వివరించారు. ఈ సెమినార్‌లో వామపక్ష పార్టీలు పాల్గొంటాయని వెల్లడించారు. వామపక్ష పార్టీలు దేశంలో ఇతర పార్టీలను కలుపుకొని పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు రామకృష్ణ. ప్రపంచాన్ని బెదిరించాలనే దుస్సాహసానికి ట్రంప్ పాల్పడ్డారని ,ఇంత జరుగుతున్నా.. ప్రధాని నరేంద్రమోదీ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తనను సంతృప్తిపరచాల్సిన బాధ్యత మోదీపై ఉందని డొనాల్డ్ ట్రంప్ ఇటీవల అన్నారని ప్రస్తావించారు. ఒకప్పుడు ప్రపంచ దేశాలకు నాయకత్వం ఇచ్చిన ఇండియా.. ఇప్పుడు మాట్లాడలేని పరిస్థితికి ఎందుకు దిగజారిందని నిలదీశారు. మోదీ పాలనలో ప్రపంచ దేశాల్లో భారతదేశానికి విలువ లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ పిచ్చోడి చేతిలో రాయిలాగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఒక దేశ అధ్యక్షుడి ఇంటిపై దాడి చేసి కిడ్నాప్ చేసే నీచ స్థితికి ట్రంప్ దిగజారారని షాకింగ్ కామెంట్స్ చేశారు. పోలవరం ముంపు ప్రాంతాల మండలాల్లో ఈరోజు(గురువారం) సమావేశం ఉందని రామకృష్ణ తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రి 2027 మార్చి నాటికి పోలవరం పూర్తిచేసి జాతికి అందిస్తామని అంటున్నారని అన్నారు. పోలవరం పూర్తిచేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పోలవరం ఏర్పాటుకు త్యాగాలు చేసిన భూ నిర్వాసితుల పరిస్థితి గురించి మాట్లాడటం లేదని అన్నారు. ఆగస్టు నెల వస్తే ఆ మండలాల్లోనే గ్రామాలు మునిగిపోతున్నాయని చెప్పుకొచ్చారు. 135 అడుగుల వరకు మాత్రమే సాయం చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెబుతోందని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు నాయుడు పోలవరం ముంపు బాధితులను గాలికి వదిలేశారని ఆరోపించారు. నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ డిమాండ్ చేస్తోందని అన్నారు. మావోయిస్టుల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఆపరేషన్ కగార్‌ను సీపీఐ పార్టీ ఖండిస్తోందని తెలిపారు. తక్షణమే నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరారు. మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎన్‌కౌంటర్ కూడా బూటకమేనని, పట్టుకొచ్చి కాల్చి చంపారని ఆరోపణలు చేశారు. ప్రశ్నించే వాళ్లని అర్బన్ నక్సల్స్ పేరుతో కేంద్ర ప్రభుత్వం వేధింపులకు గురిచేస్తోందని రామకృష్ణ విమర్శించారు.




సంపాదకీయం

# డాలర్, ఆయిల్‌పై ఆధిపత్య ధోరణి!

ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో మార్పు వస్తోంది. డాలర్ ఆధిపత్యానికి గండికొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. చమురుపై పెత్తనాలను సహించడం లేదు. చైనా యెన్, రష్యా రూబుల్స్, భారత్ రూపాయిల్లో వ్యాపారాలకు సమాయత్తం అవుతున్నాయి. మారుతున్న కాలానుగుణంగా వస్తుమార్పిడి పద్ధతిలో వ్యాపారాలకు తెరదీస్తున్నారు. ఆయా దేశాలు ఈ రకమైన ఒప్పందాలకు ముందుకు కదులుతున్న వేళ ఇవన్నీ కూడా అగ్రరాజ్యం అమెరికాకు కంటకింపుగా మారాయి. ఇవన్నీ జరిగితే డాలర్ పతనం అవుతుంది. చమురుపై ఆధిపత్యం పోతుంది. అందుకే అమెరికా పావులు కదిపింది. ప్రపంచ దేశాలను గుప్పిట పెట్టుకునే ప్రయత్నంలో భాగంగా వెనుజులాపై దాడికి తెగించింది. ఆ దేశ అధ్యక్షుడు ముదురోను కిడ్నాప్ చేసి బందీగా తీసుకెళ్లింది. అయితే ఈ ఘటనపై వెనిజులాలో ఎక్కడా వ్యతిరేకత రాలేదు. ఎందుకంటే అక్కడ నిరుద్యోగం తాండవిస్తోంది. వలసలు పెరిగాయి. ఆయిల్ నిల్వలు ఉన్నా ఎదగడానికి లేకుండ ఆపోయింది. చావెజ్ కాలంలో చమురుశుద్ధి రంగంలోకి దిగిన అమెరిక్ ఆయిల్ కంపెనీలను తన్ని తగలేశారు. ఈ కారణంగా అక్కడ తినడానికే తిండి లేకుండా పోయింది. సంచుల్లో కరెన్సీ పట్టుకెళితు సంచెడు కూరగాయులు కూడా దొరకని పరిస్థితి దాపురించింది. అందుకే అమెరికా దాడిని ప్రజలు స్వాగతించారు. ఇకపోతే వెనెజులాతో చైనా వ్యాపారం జోరుగా సాగుతోంది. చైనా యెన్‌లో వ్యాపారం సాగిస్తోంది. ఇది అమెరికాకు గిట్టడం లేదు. చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెంటనే రంగంలోకి దగడం వెనక ఇదే కారణమని అంతర్జాతీయ పరిణామాలు చెబుతున్నాయి. ప్రపంచంలో ఆర్థికంగా ఎదిగిపోతున్న చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెనిజులాను ఎరగా చేసుకుందన్న వాదన ఉంది. అందులో భాగంగానే వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోపై నార్కో టెర్రరిస్టు అనే అభియోగం మోపి అమెరికా కిడ్నాప్ చేసింది. అమెరికా వెనిజులాలో లభించే చమురు, ఖనిజ నిక్షేపాలను తన ఆధీనంలోకి తీసుకునేందుకు మాత్రమే ఈ దురాక్రమణకు పాల్పడలేదు. గత రెండు దశాబ్దాలుగా లాటిన్ అమెరికాపై చైనా పట్టు పెంచుకుంటోంది. లాటిన్ అమెరికా దేశాలకు చైనా ఆర్థిక సహాయమందిస్తోంది. దక్షిణ అమెరికాపై చైనా పట్టును సడలించడానికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇలాంటి బెదిరింపులకు దిగుతున్నారు. ఆర్థిక కోణంలో పరిశీలిస్తే.. వెనిజులాలో లభించే క్రూడాయిల్ ఎక్కువశాతం చైనాకు ఎగుమతి అవుతుంది. ఇదే కాకుండా బొగ్గు, బంగారం, బాక్సైట్, ఐరన్ ఎగుమతులు కూడా రెండు దశాబ్దాల్లో చైనాకు విపరీతంగా వియత్నాం ఎగుమతుల్ని పెంచుకుంది. 2000 సంవత్సరంలో ఒక శాతం కన్నా తక్కువగా ఉన్న ఖనిజ ఎగుమతులు అధికారిక లెక్కల ప్రకారం 2018 నాటికి 28 శాతం మేర వియత్నాం ఎగుమతులు పెరిగాయి. రెండు దశాబ్దాల కాలంలోనే.. లాటిన్ అమెరికా దేశాలకు చైనా రుణాలు ఇవ్వడం కూడా పెరిగింది. 1990ల మధ్యలో వెనిజులా దిగుమతులలో అమెరికా వాటా చాలా సంవత్సరాలు స్థిరంగా 40 శాతం మార్కును దాటింది. 2023లో వెనిజులా దిగుమతుల్లో అమెరికా వాటా కేవలం నాలుగో వంతు మాత్రమే. అయితే అదే కాలలో చైనా వాటా మూడింట ఒకవంతుగా ఉంది. గత రెండు దశాబ్దాలలో చైనా వాటా పెరిగింది. అమెరికా నుంచి దిగుమతుల వాటా దాదాపు సగానికి తగ్గింది. ఇదే క్రమంలో డాలర్ల నుంచి చైనా యెన్‌ల రూపంలో మారకం సాగుతోంది. వెనిజులాపై ఆంక్షల నేపథ్యంలో ఈ పద్ధతిని చైనా ఎంచుకుంది. ఇది కూడా అమెరికా ఆగ్రహానికి కారణమయ్యింది. చైనా 2001–2023 మధ్యకాలంలో లాటిన్ అమెరికా దేశాలకు చైనా నుంచి పెట్టుబడుల పరంగానూ, సహాయంగానూ, రుణాలు, గ్రాంట్ల రూపంలో మొత్తం 300 బిలియన్ డాలర్లకు పైగా అందించింది. అందులో మూడింట ఒకవంతు కంటే ఎక్కువ సుమారు 106 బిలియన్ డాలర్లను వెనిజులాలో చైనా పెట్టుబడి పెట్టింది. లాటిన్ అమెరికాలోనే కాకుండా.. వెనిజులా ప్రపంచవ్యాప్తంగా చైనా నుంచి సహాయం పొందుతున్న నాల్గవ అతిపెద్ద దేశం అని ఎయిడ్ డేటా అనే పరిశోధనా ప్రయోగశాల గణాంకాలు చెబుతున్నాయి. వెనిజులా దిగుమతులతో.. చైనా 170కి పైగా ప్రాజెక్టులను నిర్మించుకుంది. వెనిజులాలో చైనా 26 శాతం కంటే ఎక్కువ విద్యుత్, మైనింగ్ ఇతర సంబంధిత పరిశ్రమల వంటి కీలక రంగాల్లో పెట్టుబడి పెట్టినట్లు ఈ గణాంకాలు తెలిపాయి. లాటిన్ అమెరికాలో చైనా ప్రభావాన్ని తగ్గించడానికి, ఓ రకంగా చైనాకు కౌంటర్ ఇవ్వడానికే వెనిజులా అధ్యక్షుడు మదురోని కిడ్నాప్ చేసినట్లు ఈ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే రష్యా, చైనా, ఇతర ఐరోపా దేశాలు డాలర్ ప్రభావం నుండి బయటపడే ప్రయత్నంలో ఉన్నాయి. ఇవన్‌ఈన గమనించిన ట్రంప త్వరగా చర్య తీసుకోకపోతే మొదటికే ముప్పు వస్తుందని గుర్తించారు. డారల్‌పైనా, ఆయిల్‌పైనా పట్టు కొనసాగించాలంటే అడ్డుకట్ట వేయాలని నిర్ణయించుకున్నారు. దాని పర్యవసానమే వెనిజులాపై దాడి అని గుర్తించాలి. అలాగే చైనా, భారత్, మెక్సికో తదితర దేశాలపైనా ఆంక్షలు, టారిఫ్‌లు విధిస్తున్నారు. బెదిరిస్తున్నారు. ముఖ్యంగా భారత్ ఆధిపత్యానికి గండి కొట్టేందుకు ర కరకాలుగా ప్రయత్నిస్తున్నారు. అక్కడి ఉద్యోగులపైనా ఆంక్షలు విధిస్తున్నారు. ఇవన్నీ కూడ అమెరికా పెత్తనం కొనసాగించేందుకే అని ప్రపంచం గుర్తిస్తోంది.



# భారత్‌పై పేలనున్న మరో బాంబ్

- ఏకంగా 500 శాతం సుంకాల విధింపునకు రెడీ
- బిల్లును సిద్ధం చేసిన అమెరికా

**వాషింగ్టన్, జనవరి 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరో బాంబు వేసేందుకు రెడీ అవుతున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో భారత్‌పై ఏకంగా 500 శాతం సుంకాలు విధించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ విషయంపై రిపబ్లికన్ సెనెటర్ లిన్స్ గ్రాహం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ట్రంప్‌తో జరిగిన భేటీలో పలు కీలక విషయాల గురించి చర్చలు జరిపినట్లు తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనుందని వెల్లడించారు. ఉక్రెయిన్‌లో పుతిన్ చేస్తున్న దారుణాలకు రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు పరోక్షంగా మద్దతు ఇస్తున్నాయని గ్రాహం ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజా బిల్లు ప్రకారం ఆయా దేశాలపై 500 శాతం సుంకాలు విధించే అధికారం అమెరికాకు ఉంటుందని గ్రాహం తెలిపారు బిల్లు ఆమోదం పొందితే



రష్యా నుంచి ఇతర దేశాలు చమురు కొనడం తగ్గుతుందని లిన్స్ గ్రాహం ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొంటున్న దేశాల్లో ప్రస్తుతం చైనా మొదటి స్థానంలోనూ, భారత్ రెండో స్థానంలోనూ ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనడాన్ని ఆపించడానికి ట్రంప్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగానే భారత ఉత్పత్తులపై 50 శాతం సంకాలు విధించారు. అయినా భారత్ మాత్రం రష్యా నుంచి చవకగా వస్తున్న చమురును కొనుగోలు చేస్తూనే ఉంది. అందుకే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యాపై బెదిరింపులకు దిగారు. రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై టారిఫ్‌లను విధించేందుకు సిద్ధమయ్యారు. ద్వైపాక్షిక రష్యా ఆంక్షల బిల్లుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు రిపబ్లికన్ సెనెటర్ లిండ్సే గ్రాహం పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోలు చేసినందుకు వాణిజ్య భాగస్వాములైన భారత్, చైనా, బ్రెజిల్‌లపై జరిమానా విధించేందుకు ఈ బిల్లును వినియోగించనున్నారు. గ్రాహం-బ్లూమెంటల్ బిల్లు ఆమోదం పొందితే, రష్యా చమురు లేదా యురేనియంను కొనుగోలు చేస్తున్న దేశాలపై 500శాతం వరకు సుంకాలు విధించడానికి అధ్యక్షుడికి అనుమతి లభిస్తుంది. బుధవారం వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశమయ్యానని గ్రాహం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ నెలల తరబడి చర్చిస్తున్న బిల్లుకు తన మద్దతు తెలిపారని అన్నారు. వైట్‌హౌస్ సీనియర్ అధికారి ఒకరు మీడియాతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ధృవీకరించారు. వచ్చే వారం ప్రారంభంలో ఓటింగ్ జరగవచ్చని గ్రాహం అన్నారు. ఈ బిల్లుని హౌస్ ఆమోదిస్తే, ప్రస్తుతం పరిశీలిస్తున్న స్కేల్-బ్యాక్డ్ ప్రభుత్వ నిధుల ప్యాకేజీని వచ్చే వారం సెనెట్ చేపట్టనుంది. అంటే రష్యాపై ఆర్థికంగా ఒత్తిడి విధించేందుకు రూపొందించింది. గతంలో ఈ బిల్లులో కొన్ని సవరణలు చేపట్టాలని వైట్‌హౌస్ సూచించింది.

# మా యుద్ధ విమానాలకు పెరిగిన గిరాకీ

- ఇక మాకు ఐఎంఎఫ్ రుణం కూడా అక్కర్లేదు
- పాక్ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ప్రగల్భాలు

**ఇస్లామాబాద్, జనవరి 8:** ఆపరేషన్ సిందూర్‌తో చావుదెబ్బతిన్నా..పాక్ మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే ఉంది. ప్రగల్భాలతో ప్రపంచాన్ని బురిడీ కొట్టించాలని చూస్తోంది. తాజాగా పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ.. భారత్‌తో యుద్ధం తర్వాత తమ యుద్ధ విమానాలకు ఎక్కడలేని గిరాకీ వచ్చిందని, అవి హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయ న్నారు. ఇకపై తమ ఆర్థిక కష్టాలు తీర్చేందుకు ఐఎంఎఫ్ రుణం కూడా అవసరం ఉండకపోవచ్చని పగటి కలలు కంటున్నారు. గతేడాది మే నెలలో భారత్‌తో 4రోజుల పాటు జరిగిన యుద్ధం తర్వాత పాకిస్థాన్‌కు రక్షణ ఆర్డర్లు పెరిగాయి. అవి ఏ స్థాయిలో అంటే.. ఆరు నెలల తర్వాత మాకు అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి రుణాల అవసరం ఉండకపోవచ్చని, పాక్ మిలిటరీ సామర్థ్యాలు



ప్రపంచం దృష్టిలో పడ్డాయని ఖవాజా వ్యాఖ్యలు చేశారు. ఖవాజా మాటలకు, పాక్ ప్రభుత్వ చర్యలకు ఏమాత్రం పొంతన లేదు. కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు ఐఎంఎఫ్ నుంచి కొన్నేళ్లుగా పాకిస్థాన్ నిధులు అర్థిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ నిధులు పొందేందుకు గాను ఐఎంఎఫ్ సూచించిన సంస్కరణల్లో భాగంగా పాక్‌కు చెందిన అంతర్జాతీయ విమానయాన సంస్థను అమ్మేందుకు అక్కడి ప్రభుత్వం సిద్ధమైంది. ఇక, 2026–2027 బ్జడెట్‌లో కొన్ని సడలింపులు, సబ్సిడీలు ఇవ్వాలని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అందుకోసం రుణషరతులపై మినహాయింపులు ఇవ్వాలని ఐఎంఎఫ్‌ను కోరుతోందని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ఖవాజా చెప్పినట్టుగా పాకిస్థాన్ యుద్ధవిమానాలు జేఎఫ్-17, జే-10కు దొరికిన బయ్యర్లు అజర్‌బైజాన్, లిబియాలు మాత్రమే. బంగ్లాదేశ్ ఇంకా చర్చలు జరుపుతోంది. అయితే, జేఎఫ్-17కు రష్యా, చైనా, ఇటలీ, తుర్కియే, యూకేకు చెందిన పరికరాలను దాయాది అమర్చుతోంది. ఇంజిన్ రష్యాది కాగా.. దాని డిజైనర్, తయారీదారు చైనా. అందులో పాక్ తయారీ పరికరాలు పరిమితంగానే వాడుతున్నారు. దాంతో వాటి అమ్మకాల నుంచి వచ్చే ఆదాయంలో తమ వాటాను ఇతర దేశాలు తీసుకోగా.. షరీఫ్ ప్రభుత్వానికి వచ్చేది అంతంతమాత్రంగానే ఉంటుందని పాక్ రాజకీయ విశ్లేషకులు వెల్లడించారు. ఒకవేళ జేఎఫ్-17ను 15 మిలియన్ డాలర్లు, జే-10ను 40 మిలియన్ డాలర్లకు విక్రయించినా.. 2026 ప్రారంభం వరకు ఉన్న 300 బిలియన్ డాలర్ల అప్పులకుప్పను తొలగించుకోగలదా..? అని ప్రశ్నిస్తున్నారు.

# నకిలీ ప్రభుత్వ ఉద్యోగాలతో మోసం

**న్యూఢిల్లీ, జనవరి 8:** ఒక వ్యవస్థీకృత ముఠా నిర్వహిస్తున్న నకిలీ ప్రభుత్వ ఉద్యోగాల కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం ఆరు రాష్ట్రాల్లో సోదాలు జరిపింది. బీహార్‌లోని ముజఫర్‌పూర్, మొతిహరి, పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతా, కేరళలోని ఎర్నాకులం, పండలం, అడూర్ మరియు కోడూర్, తమిళనాడులోని చెన్నై, గుజరాత్‌లోని రాజ్‌కోట్, ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్, ప్రయాగ్‌రాజ్, లక్నోలోని 15 ప్రదేశాల్లో సోదాలు కొనసాగుతున్నట్లు ఈడీ అధికారులు తెలిపారు. భారతీయ రైల్వేలో మొదట ఈ కుంభకోణాన్ని గుర్తించినప్పటికీ, అటవీ, పోస్ట్, ఐటి, హైకోర్టు, ప్రజా ప్రనుల శాఖ, బీహార్ ప్రభుత్వం, ఢిల్లీ అభివృద్ధి అథారిటీ, రాజస్థాన్ సెక్రటేరియట్, ఇతర ప్రభుత్వ సంస్థలు సహా 40కి పైగా విభాగాల్లో ఈ స్కామ్ జరిగినట్లు దర్యాప్తులో తేలిందని అన్నారు. ఈ ముఠా ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లను అనుకరిస్తూ నకిలీ ఇమెయిల్ ఖాతాలను వినియోగించి మోసపూరిత జాయినింగ్ లెటర్స్ పంపిందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులుగా నమ్మించేందుకు రైల్వేలు, ఇతర సంస్థల్లో నియమించిన కొంతమంది బాధితులకు ఈముఠా రెండు నుండి 3నెలల వరకు జీతాల చెల్లింపులు కూడా చేశాయని అన్నారు. కోల్‌కతాలో కొనసాగుతున్న ఈడీ దాడులపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులు రాజకీయ ప్రేరేపితమని,

- ఆరు రాష్ట్రాల్లో ఏకకాలంలో ఈడీ దాడులు
- ఈడీ దాడులపై మండిపడ్డ బెంగాల్ సీఎం మమత




రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఐ-ప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంలో జరిగిన సోదాల్లో ఈడీ అధికారులు టిఎంసి హార్డ్ డిస్క్‌లు, అంతర్గత పత్రాలు, రహస్య డేటాను స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారని అన్నారు. జైన్ నేతృత్వంలోని కన్‌స్టలెన్సీ సంస్థ ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ కార్యాలయంలో కూడా సోదాలు కొనసాగుతున్నాయి. తృణమూల్ కాంగ్రెస్‌కి చెందిన ఐటి సెల్‌ను కూడా ఐ-ప్యాక్ నిర్వహిస్తోంది. అధికార పార్టీ అంతర్గత వ్యూహం, అభ్యర్థుల జాబితాలు, గోప్యమైన డిజిటల్ మెటీరియల్‌ను ఈడీ యాక్సెస్ చేసేందుకు యత్నిస్తోందని, ఆ సమాచారానికి, ఆర్థిక దర్యాప్తుతో సంబంధం లేదని అన్నారు. తమ పార్టీ వ్యూహం, ప్రణాళికలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌ను తీసుకునేందుకు యత్నిస్తున్నారని అన్నారు. రాజకీయ పార్టీల అంతర్గత పత్రాలను సేకరించడం ఈడీ పనా అని కేంద్రాన్ని నిలదీశారు. ఈ ప్రక్రియ బెదిరింపుగా అభివర్ణించారు. రాజకీయ ప్రతీకారమని అన్నారు. హోంమంత్రి దేశాన్ని రక్షించే వ్యక్తిలా కాకుండా అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

# ప్రఖ్యాత పర్యావేరణవేత్త మాధవ్ గాడ్గిల్ కన్నుమూత

సంతాపం ప్రకటించిన జైరామ్ రమేశ్

**పూనె, జనవరి 8:** ప్రఖ్యాత పర్యావేరణవేత్త మాధవ్ గాడ్గిల్ (82) కన్నుమూశారు. ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతూ పూనెలోని తన నివాసంలో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమారుడు సిద్దార్థ్ గాడ్గిల్ గురువారం వెల్లడించారు. మాధవ్ గాడ్గిల్ పశ్చిమ కనుమల పర్యావరణ ప్రాముఖ్యతకు ఆయన విశేష కృషి చేశారు. ప్రపంచ జీవవైవిధ్య హాట్‌స్పాట్ అయిన పశ్చిమ కనుమలలో ఆయన చేసిన కృషికి గాను 2024లో ఐక్యరాజ్యసమితి అత్యున్నత పర్యావరణ గౌరవమైన వార్షిక ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్ అవార్డును బహూకరించింది. ఃూగా, ఆయన పర్యావరణానికి సంబంధించి విలువైన సిఫార్సులను అందించారు. అత్యంత సున్నితమైన ప్రాంతాల్లో పర్యావరణానికి నష్టం చేకూర్చకుండా కఠినమైన ఆంక్షలను తన నివేదికలో సిఫార్సు చేశారు. వాటిల్లో కొత్త రోడ్లు లేదా భవన నిర్మాణాల కట్టడాలకు అనుమతించరాదని, నిటారుగా ఉన్న వాలులో అభివృద్ధి చేయరాదని, రాతి తవ్వకాలపై నిషేధం విధించాలని ఆయన సిఫార్సు చేశారు. మాధవ్ గాడ్గిల్ మృతికి మాజీ పర్యావరణశాఖా మంత్రి, కాంగ్రెస సీనియర్ నేత జైరాం రమేశ్ సంతాపం తెలిపారు. 'మాధవ్ గాడ్గిల్ ఒక అత్యున్నతస్థాయి విద్యావేత్త, అవిశ్రాంత క్షేత్ర పరిశోధకుడు, మార్గదర్శక సంస్థ నిర్మాత, గొప్ప సంభాషణకర్త, ప్రజల నెట్‌వర్క్‌లు, ఉద్యమాలను దృఢంగా నమ్మిన వ్యక్తి, ఐదు దశాబ్దాలకు పైగా చాలామందికి స్నేహితుడు, తత్వవేత్త, మార్గదర్శి, గురువు. ఆధునిక శాస్త్రంలో అత్యుత్తమ విశ్వవిద్యాలయాలలో శిక్షణ పొందిన ఆయన జీవవైవిధ్య పరిరక్షణలో ఛాంపియన్‌గా నిలిచారు' అని జైరాం రమేష్ తన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. అలాగే మాధవ్ స్ఫూర్తిదాయక వ్యక్తిగా నిలిచిపోతారని జైరాం రమేష్ అన్నారు.



# శీతాకాలంలో మీ ఊపిరితిత్తులను ఇలా కాపాడుకోండి..!



శీతాకాలం వచ్చిందంటే జలుబు, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు ఎక్కువవుతాయి. ఈ కాలంలో ఊపిరితిత్తులు బలహీనపడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే చలికాలంలో ఊపిరితిత్తుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

### ముందే జాగ్రత్త పడండి

సాధారణంగా 20 ఏళ్ల వయస్సు వచ్చే సరికి ఊపిరితిత్తుల సామర్థ్య గరిష్ఠ స్థాయికి చేరుతుంది. తర్వాత మన జీవనశైలి ఆధారంగా అది తగ్గవచ్చు. పెద్ద నగరాల్లో కాలుష్యం ఎక్కువగా ఉండటం వల్ల ఆస్తమా, జ్వూరాణ వంటి సమస్యలు పెరుగుతున్నాయి.

### రోజూ వ్యాయామం తప్పనిసరి

ఊపిరితిత్తులను బలంగా ఉంచుకోవాలంటే రోజూ వ్యాయామం చేయాలి. రోజుకు కనీసం 30 నిమిషాలపాటు వాకింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్ వంటివి చేయడం మంచిది. ఇలా చేస్తే ఊపిరితిత్తులు ఎక్కువ ఆక్సిజన్ తీసుకోవడం అలవాటు చేసుకుంటాయి. దీని వల్ల శ్వాసకోశ సామర్థ్య పెరుగుతుంది. నెమ్మదిగా మొదలుపెట్టినా సరే, క్రమం తప్పకుండా చేయాలి. నవ్వడం వల్ల ఊపిరితిత్తుల్లోని పాత గాలి బయటకు వెళ్లి, తాజా గాలి లోపలికి చేరుతుంది. ఇది శ్వాస వ్యవస్థను చురుకుగా ఉంచుతుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది, మనసును ప్రశాంతంగా ఉంచుతుంది.

### నీరు తాగండి

చలికాలంలో దాహం తక్కువగా అనిపిస్తుంది కాబట్టి చాలామంది నీరు తాగడం తగ్గిస్తారు. కానీ, నీరు తక్కువగా తాగితే కఫం మందంగా మారి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వస్తుంది. ఊపిరితిత్తుల్లో కఫం పేరుకుపోయి ఇన్ఫెక్షన్లకు దారితీస్తుంది. కాబట్టి చలికాలమైనా సరే రోజుకు సరిపడా నీరు తాగాలి. ఊపిరితిత్తులు బలంగా ఉన్నంత కాలం మీ జీవితం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. శ్వాస నాణ్యతే జీవన నాణ్యత. కాబట్టి చలికాలంలో ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా సరైన ఆహారం, వ్యాయామంతో వాటిని కాపాడుకోండి.

# శీతాకాలంలో డయాబెటిస్ కంట్రోల్‌లో ఉండాలంటే..ఇలా చేయండి.!




శీతాకాలంలో మన ఆహారపు అలవాట్లు మారిపోతాయి. వేడి వేడి వంటకాలు, స్వీట్లు తినాలనే కోరిక ఎక్కువవుతుంది. డయాబెటిస్ ఉన్నవారికీ తీపి పదార్థాలు తినాలనిపిస్తుంది. కానీ, ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను ఒక్కసారిగా పెంచి ఆరోగ్య సమస్యలకు కారణమవుతాయి. అందుకే ఈ కాలంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. శీతాకాలంలో శరీరానికి ఎక్కువ శక్తి అవసరం అవుతుంది. దీంతో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే ఆహారం, తీపి పదార్థాలపై కోరిక పెరుగుతుంది. కానీ డయాబెటిస్ ఉన్నవారు తీపి తింటే షుగర్ లెవెల్స్ పెరిగే ప్రమాదం ఉంది. ఇది గుండె, కిడ్నీ సమస్యలకు కూడా దారి తీస్తుంది.

### ఏం చేయాలి..

డాక్టర్ సూచన మేరకు తీపి తినాలనిపిస్తే బెల్లం చాలా కొద్దిగా మాత్రమే తీసుకోండి. ఆపిల్, బేరి, జామ వంటి తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న పండ్లు తినండి. రోజుకు ఒక ఖర్జూరం తీసుకోవచ్చు. భోజనంలో ప్రొటీన్ ఉండేలా చూసుకోండి. పప్పులు, శెనగలు, మొలకెత్తిన ధాన్యాలు, సలాడ్లు తీసుకోవడం మంచిది. ఎక్కువసేపు ఆకలితో ఉండకండి. ఒకేసారి ఎక్కువగా తినకుండా, పరిమితంగా తినడం అలవాటు చేసుకోండి. రోజుకు కనీసం మూడు నుంచి నాలుగు లీటర్ల నీరు తాగండి. నీరు తాగడం వల్ల కూడా తీపి కోరిక కొంత తగ్గుతుంది. శీతాకాలంలో డయాబెటిస్‌తో బాధపడేవారు తమ ఆరోగ్యం విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. నిర్లక్ష్యం చేస్తే చక్కెర స్థాయిలు ప్రమాదకరంగా పెరిగే అవకాశం ఉంది.

### జాగ్రత్తలు..

రెండు రోజులకు ఒకసారి షుగర్ లెవెల్స్ చెక్ చేయండి.

డాక్టర్ ఇచ్చిన మందులు సమయానికి తీసుకోండి.

రోజుకు కనీసం 7 గంటలు నిద్రపోండి.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి.

# ఎస్ఆర్ డిజి స్కూల్‌లో రంగోలీ పోటీలు




**నేటి సాక్షి కరీంనగర్:** సంక్రాంతి పండుగ సందర్భంగా కరీంనగర్‌లోని అశోక్‌నగర్ ఎస్ఆర్ డిజి స్కూల్‌లో గురువారం విద్యార్థుల తల్లులకు రంగోలీ పోటీని నిర్వహించారు. ఇందులో పిల్లల తల్లులు పెద్ద సంఖ్యలో హాజరై, రంగురంగుల ముగ్గులతో ఆకట్టుకున్నారు. పండుగ వాతావరణం కనిపించేలా పాఠశాల ఆవరణను తీర్చిదిద్దారు. ఎస్ఆర్ డిజి స్కూల్స్, ఎస్ఆర్ కాలేజీల జోనల్ ఇన్‌చార్జిలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ కాలేజీల జోనల్ ఇన్‌చార్జి తిరుపతి మాట్లాడుతూ రంగోలీలు సంక్రాంతి పండుగకు ప్రతీక అని అన్నారు. ఎస్ఆర్ స్కూల్స్ జోనల్ ఇన్‌చార్జి శశిధర్ మాట్లాడుతూ, ఈ రంగోలీలు మన సంస్కృతికి ప్రతీకలని, పండుగకు ఎంతో శోభను చేకూరుస్తాయని అన్నారు. ప్రిన్సిపాల్ మానస మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మహిళలకు నిజమైన ఆనందాన్ని అందించే పండుగని, పోటీపడి రంగోలీలు వేయడం ద్వారా వారు తమ సృజనాత్మకతను వెలిబుచ్చుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.













# తిన్న వెంటనే నీళ్లు తాగితే ఏమవుతుంది?



ఆహారం, నీరు రెండూ మన ఆరోగ్యానికి చాలా అవసరం. కానీ, వాటిని సరైన సమయంలో తీసుకోవడం ముఖ్యం. చాలా మందికి భోజనం చేసిన వెంటనే నీళ్లు తాగే అలవాటు ఉంటుంది. అయితే ఆరోగ్య నిపుణుల ప్రకారం, ఈ అలవాటు జీర్ణక్రియకు మంచిది కాదు. దీని వల్ల కడుపు సమస్యలు వచ్చే అవకాశం ఉంది. మన శరీరం ఆహారాన్ని జీర్ణం చేయడానికి ప్రత్యేక జీర్ణ రసాలను ఉత్పత్తి చేస్తుంది. తిన్న వెంటనే నీరు తాగితే ఈ రసాలు నీరుగా మారి, వాటి పని సరిగ్గా జరగదు. దీని వల్ల అజీర్ణం, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి.

### తిన్న తర్వాత ఎంతసేపటికి నీళ్లు తాగాలి?

నిపుణుల ప్రకారం, భోజనం చేసిన 30 నుంచి 45 నిమిషాల తర్వాత నీరు తాగడం మంచిది. భోజనం చేసే ముందు నీరు తాగాలనుకుంటే, అరగంట ముందు తాగాలి. ఇలా చేస్తే ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది, శరీరానికి పోషకాలు బాగా చేరుతాయి.

### తిన్న వెంటనే నీళ్లు తాగితే వచ్చే సమస్యలు

జీర్ణక్రియ బలహీనపడుతుంది: ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోవడం వల్ల అజీర్ణం, గ్యాస్, కడుపు నొప్పి వస్తాయి. ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే విటమిన్లు, ఖనిజాలు శరీరానికి పూర్తిగా అందవు. దీని వల్ల బలహీనత, అలసట రావొచ్చు.

కడుపు బరువుగా అనిపిస్తుంది: నీరు తాగడంతో కడుపు ఉష్ణోగ్రత తగ్గి, ఆహారం ఆలస్యంగా జీర్ణమవుతుంది. దీంతో ఉబ్బరం, అసిడిటీ సమస్యలు పెరుగుతాయి.

బరువు పెరిగే అవకాశం: ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే కొవ్వు పేరుకుపోయి, మెటబాలిజం నెమ్మదిస్తుంది. దీనివల్ల బరువు పెరిగే అవకాశం ఉంది.

భోజనం చేసిన వెంటనే నీళ్లు తాగే అలవాటు ఉంటే, దాన్ని మెల్లగా మార్చుకోవాలి. 30-45 నిమిషాల గ్యాప్ తర్వాత నీరు తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. చిన్న మార్పే అయినా.. దీని వల్ల పెద్ద లాభం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.


# జామపండును తొక్కతో తినాలా? లేక తీసేసి తినాలా?

జామపండు చాలా మందికి ఇష్టమైన పండు. పోషకాలతో నిండిన ఈ పండును చాలా మంది 'సూపర్ ఫ్రూట్' అని అంటారు. అయితే జామపండును తొక్కతో తినాలా? లేక తొక్క తీసేసి తినాలా? అని ఎక్కువ మందికి సందేహం ఉంటుంది. ఈ విషయంపై పోషకాహార నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు తెలుసుకుందాం..

నిపుణుల ప్రకారం, జామపండును తొక్కతో తింటే పొటాషియం, జింక్, విటమిన్ జ వంటి ముఖ్యమైన సూక్ష్మ పోషకాలు ఎక్కువగా లభిస్తాయి. ఇవి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, రోగ నిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అయితే డయాబెటిస్ ఉన్నవారు లేదా అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు జామపండును తొక్క లేకుండా తినడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే తొక్కతో తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి, కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగే అవకాశం ఉందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి.

### జామపండు ఆరోగ్య ప్రయోజనాలు ఇవే..

- రోగనిరోధక శక్తి పెరుగుతుంది: జామపండులో విటమిన్ C చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది జలుబు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ ఇస్తుంది. ఒక జామపండు తింటే రోజుకు అవసరమైన విటమిన్ జ కంటే ఎక్కువే లభిస్తుంది.
- జీర్ణక్రియ మెరుగవుతుంది: జామపండులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను సక్రమంగా ఉంచుతుంది, మలబద్ధక సమస్యను తగ్గిస్తుంది.
- చర్మానికి మెరుపు ఇస్తుంది: జామలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ A ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి, ముడతలు రాకుండా సహాయపడతాయి.
- గుండె ఆరోగ్యానికి మంచిది: పొటాషియం, మెగ్నీషియం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. క్రమం తప్పకుండా జామపండు తినేవారిలో బీపీ, కొలెస్ట్రాల్ తగ్గినట్లు పరిశోధనలు చెబుతున్నాయి.
- మీకు డయాబెటిస్, కొలెస్ట్రాల్ సమస్యలు లేకపోతే జామపండును తొక్కతో తినొచ్చు. అలాంటి సమస్యలు ఉంటే తొక్క తీసేసి తినడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.



# ఒకరిని తెలుసుకో.. ఒకరిని నమ్ము.. ఒక్కటైపో..!



**ధన్ నిరంకార్ జీ శ్రీ సద్గురు మాతా సుదీక్షా జీ మహారాజ్**

**కోరుట్లలో ఘనంగా 'సంత్ నిరంకారి మిషన్' బహిరంగ సత్సంగం**

**ఆధ్యాత్మిక సమాగమం.. కోరుట్లలో జనసమ్మర్ధం**

**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** కోరుట్లలోని వేములవాడ రోడ్ లోగల ప్రీతికుంటఉపద్మపురివాడ ప్రాంతంలో ఉన్న శ్రీ పంచముఖ గణపతి దేవాలయం ప్రాంగణంలో 'సంత్ నిరంకారి మిషన్' ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సత్సంగం గురువారం ఘనంగా జరిగింది. సత్సంగ ప్రాంగణం ఉదయం నుంచే భక్తులతో నిండిపోయింది. పట్టణంతో పాటు పరిసర గ్రామాలు, మండలాల నుండి కుటుంబ సభ్యులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేదిక, ధ్యాన మండపం, భక్తులు కూర్చునేందుకు నిర్వాహకులు సర్వాంగ సుందరంగా ఏర్పాట్లు చేశారు. స్థానిక సేవాదళ సభ్యులు వాలంటీర్లుగా సేవలందించారు. సత్సంగ ప్రాంతం మొత్తం భక్తిగీతాలు, భజనల స్వరాలతో మార్మోగింది. నిర్వాహకులు వచ్చిన ప్రతీ ఒక్కరినీ స్వాగతించారు. సత్సంగంలో భాగస్వాములను చేశారు. ఈ కార్యక్రమం కోరుట్లలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపింది.

## ఎదుటి వారి మనస్సులో స్థానం సంపాదించుకోండి

ఈ సత్సంగం ధన్ నిరంకార్ జీ, శ్రీ సద్గురు మాతా సుదీక్షా జీ మహారాజ్ మరియు ఆదరణీయ నిరంకారీ రాజ్ పితాజీ పావన ఆశీర్వాదాలతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ప్రారంభంలో నిరంకార్ భగవంతునికి అర్ఘ్యం సమర్పిస్తూ ప్రార్థనలు చేశారు. సత్సంగం ద్వారా మిషన్ యొక్క ప్రాథమిక భావజాలం అయిన మానవ ఏకత్వం, ప్రేమ, శాంతి, సేవాభావం వంటి సందేశాలు ప్రజల్లోకి తీసుకెళ్లారు. మానవత్వం అన్నది మతాలకన్నా గొప్పదని, ప్రతి మనిషిలో ఒకే దైవత్వం ఉందని భావనను భక్తులకు వివరించారు. విభేదాలు, అసూయలు, ద్వేషాలకన్నా సానుభూతి మరియు పరస్పర నమ్మకం ముఖ్యమని స్పష్టం చేశారు. సత్సంగ వేదికపై పలువురు వక్తలు తమ అనుభవాలు పంచుకున్నారు. సద్గురువుల ఆశీర్వాదాల వల్ల జీవన విధానం సులభమవుతుందని భక్తులు తెలిపారు. ఈ ఆశీస్సులు కార్యక్రమానికి ప్రధాన బలం అయ్యాయి.

## ఒకరిని తెలుసుకోఉఒకరిని నమ్ముఉఒక్కటైపో.!

గురువారం జరిగిన బహిరంగ సత్సంగానికి కేంద్రబిందువుగా నిలిచిన విషయం 'ఒకరిని తెలుసుకో ఉ ఒకరిని నమ్ము ఉ ఒక్కటైపో' అనే సందేశం. మనిషి ముందుగా తనను తాను తెలుసుకోవాలి, తరువాత సాన్నిహిత్యంతో ఉన్న మనుషులపై నమ్మకం పెంపొందించుకోవాలి, చివరికి సమాజంతో ఏకమవ్వాలి అన్నది మిషన్ ఉద్దేశ్యం అని మాతాజీ వివరించారు. ఆత్మపరిశీలన ద్వారా మనసులోని అహంకారం, అసూయ, కోపం వంటి దోషాలను తొలగించుకోవచ్చని చెప్పారు. భౌతిక సుఖాల కంటే ఆత్మసుఖం గొప్పదని, నిజమైన ధ్యానం అనేది మనసులోని స్వచ్ఛతతోనే సాధ్యమని పేర్కొన్నారు. ప్రతి మతం కూడా శాంతి, ప్రేమనే బోధిస్తుందని, మనిషి వాటి సారాన్ని గ్రహించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సందేశం సత్సంగంలో పాల్గొన్న వారందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమం ముగిసిన తరువాత కూడా ఈ నినాదాన్ని పలువురు పునరావృతం చేస్తూ కనిపించారు.

## ఆద్యంతం.. ఆధ్యాత్మిక ప్రపంచం

సంత్ నిరంకారి మిషన్ సత్సంగాలు ప్రత్యేకమైన పద్ధతిలో నిర్వహించబడతాయన్న విషయం ఈ కార్యక్రమంలో స్పష్టంగా కనిపించింది. ముందుగా భజనలతో వాతావరణాన్ని ఆధ్యాత్మికత వైపు మలుస్తారు, తరువాత వక్తలు జీవితానికి సంబంధించిన చిన్న చిన్న విషయాలను ఉదాహరణలతో వివరిస్తారు. శ్రోతలు వాటిని శ్రద్ధగా వింటూ తమ జీవన విధానంతో పోల్చుకుంటారు. చివర్లో ఆత్మపరిశీలనకు సమయం కేటాయించి ప్రతి వ్యక్తి తనలో తాను పునర్ పరిశీలన చేసుకునేలా మార్గదర్శనం చేస్తారు. సత్సంగాన్ని వినడం మాత్రమే కాదు, ఆచరణలో పెట్టాలన్న దిశగా మిషన్ ఉపదేశం సాగుతుందని నిర్వాహకులు వివరించారు. ఇక్కడ కులం, మతం,భాషా అనే భేదాలు పక్కనపెట్టి అందరూ ఒకే కుటుంబం లాగా కూర్చోవడం ఈ మిషన్ ప్రత్యేకతగా చెప్పవచ్చు. సేవ, వినయం, సదాచారం ఈ సత్సంగాల మూల సూత్రాలుగా ఉన్నాయని వెల్లడించారు.

## కోరుట్లలో అనూహ్య స్పందన

కోరుట్లలో అనూహ్య స్పందన లభించింది. ఇలాంటి కార్యక్రమాలు



మరింత జరగాల్సిన అవసరం ఉందని సర్వత్రా వ్యక్తమైంది. ఈ కార్యక్రమం అనంతరం భక్తులు, స్థానికులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కోరుట్లలో ఇలాంటి ఆధ్యాత్మిక సత్సంగాలు తరచుగా నిర్వహిస్తే సమాజంలో మంచి మార్పులు వస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. కుటుంబాలతో కలిసి వచ్చిన భక్తులు ఈ కార్యక్రమం మనసుకు నూతన ఉత్సాహం ఇచ్చిందని చెప్పారు. యువత అధిక సంఖ్యలో పాల్గొనడం నిర్వాహకులను ఆనందింపజేసింది. చిన్న పిల్లలు కూడా ఆసక్తిగా వేదికను వీక్షించడం ప్రత్యేకంగా కనిపించింది. సత్సంగం ముగిసిన తర్వాత నిర్వాహకులు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. స్థానిక భక్తులు మిషన్ కార్యకలాపాల్లో భాగస్వామ్యం కావాలన్న ఆసక్తిని వ్యక్తం చేశారు. మొత్తానికి కోరుట్లలో జరిగిన ఈ బహిరంగ సత్సంగం ప్రేమ, శాంతి, సేవ, ఏకత్వం సందేశాలను ప్రజల్లో ముద్రించిన ఆధ్యాత్మిక వేడుకగా నిలిచిందని.. సత్యనారాయణ జీ,వంగ ప్రభాకర్ జీ లు అభిప్రాయపడ్డారు.





# మహిళల ప్రీమియర్ లీగ్ 2026కు రంగం సిద్ధం

## నేటి నుంచే డబ్ల్యూపీఎల్ నాలుగవ సీజన్..




మహిళల క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న డబ్ల్యూపీఎల్ 2026 సీజన్ మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. గతేడాది ఆసియా కప్ విజయం తర్వాత భారత మహిళల జట్టు మీద అంచనాలు పెరగగా, ఈ లీగ్ ద్వారా మరింత మంది యువ క్రీడాకారిణులు వెలుగులోకి రానున్నారు. జనవరి 9న డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ మరియు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగే మ్యాచ్‌తో ఈ టోర్నీకి తెరలేవనుంది. వేదికలు: ఈసారి టోర్నీ రెండు ప్రధాన నగరాల్లో జరగనుంది. మొదటి 11 మ్యాచ్‌లు నవీ ముంబైలోని డి.వై.పాటిల్ స్టేడియంలో, మిగిలిన మ్యాచ్‌లు (ఎలిమినేటర్ మరియు ఫైనల్‌తో సహా) వడోదరలోని బి.సి.ఎ స్టేడియంలో నిర్వహించనున్నారు. ఇప్పటి వరకు జరిగిన మూడు సీజన్లలో ఒకసారి విజేతగా నిలిచిన ఆర్‌సీబీ.. మరో టైటిల్‌పై కన్నేసింది.అరంగేట్ర సీజన్‌తో పాటు గత సీజన్‌లో ఆర్‌సీబీ పేలవ ప్రదర్శనతో పాయింట్స్ టేబుల్‌లో నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ క్రమంలోనే నాలుగో సీజన్‌లో ఎలాగైనా టైటిల్ గెలవాలనే కసితో జట్టును ప్రక్షళన చేసిన ఆర్‌సీబీకి టోర్నీ ఆరంభానికి ముందే బిగ్ షాక్ తగిలింది. స్టార్ ప్లేయర్ ఎల్లీస్ పెర్రీ గాయంతో ఈ సీజన్‌కు దూరమైంది. ఆమె స్థానాన్ని సాయలీ సత్ఘరే అనే భారత ఆల్‌రౌండర్‌తో ఆర్‌సీబీ భర్తీ చేసింది. మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) సీజన్-4కు రంగం సిద్ధమైంది. డిఫెండింగ్ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్ హ్యాట్రిక్ టైటిల్‌పై గురిపెట్టగా ఆ జట్టుకు ఈసారి బెంగళూరు, గుజరాత్‌లనుంచి గట్టి పోటీ ఎదురు కానుంది. ఆడిన మూడు సీజన్‌లలో రెండుసార్లు సునాయాసంగా టైటిల్ చేజిక్కించుకున్న ముంబ యికి 2024లో తొలిసారి స్మృతి మంధాన సారథ్యంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) చెక్ పెట్టింది. దీంతో ఆ జట్టు తొలిసారి టైటిల్‌ను సాధించింది. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా 5జట్ల మధ్య డబ్ల్యుపిఎల్ సంగ్రామం జరగనుండగా..

టోర్నీలో మొత్తం 22మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈసారి నవీ ముంబయిలోని డివై పాటిల్ స్టేడియం, వడోదరలోని బరోడా క్రికెట్ అసోసియేషన్ స్టేడి యంలో మాత్రమే డబ్ల్యుపిఎల్ లీగ్ జరుగుతుంది. మహిళా క్రికెట్‌కు ఆదరణ పెరగాలన్న ఉద్దేశ్యంతో బిసిసిఐ టికెట్‌ను కేవలం 100 రూపాయల ప్రారంభ ధరగా నిర్ణయించింది. 9న డిఫెండింగ్ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య డివై పాటిల్ స్టేడియం, నవీ ముంబయిలో జరుగుతుంది. ఆ తర్వాత జనవరి 10న డబుల్ హెడర్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఆ రోజు తొలి మ్యాచ్‌లో యుపి వారియర్స్, గుజరాత్ జెయింట్స్ మధ్య, రెండో మ్యాచ్ ముంబయి ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగనున్నాయి. ఫిబ్రవరి 1తవరకు డబుల్ రౌండ్ రాబిన్ మ్యాచ్‌లు జరుగుతాయి. గుజరాత్ జెయింట్స్ ఫ్రాంచైజీ కొత్త ఫీల్డింగ్ కోచ్‌ను నియమించింది. అంతర్జాతీయ క్రిట్‌లో సుదీర్ఘ అనుభవమున్న ఇంగ్లండ్ వెటరన్ సారా టేలర్‌కు ఫీల్డింగ్ కోచ్ బాధ్యతలు అప్పగించింది. ఈ విషయాన్ని మంగళవారం ఎక్స్ వేదికగా ఫ్రాంచైజీ ప్రకటించింది. 13ఏళ్ల కెరీర్‌కు 2019లో వీడ్కోలు పలికింది. మూడు ఫార్మట్లలో 226 మ్యాచులు ఆడిన సారా 6,500 పరుగులు సాధించింది. మహిళా క్రిట్‌కు విశేష సేవలందించిన ఆమెకు 2025లో ఐసిసి హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కింది. అనంతరం కోచ్‌గా కౌంటీల్లో ఇంగ్లండ్ సీనియర్ జట్టుకు సేవలందించింది. జూనియర్ టీమ్ ఇంగ్లండ్ లయన్స్‌కు కోచింగ్ ఇచ్చిన సారా ఫీల్డింగ్ ప్రమాణాలు నెలకొల్పింది. దాంతో.. డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్ కోసం ఆమెను గుజరాత్ జెయింట్స్ యాజమాన్యం సంప్రదించింది. జనవరి 10న యూపీ వారియ-ర్స్‌తో గుజరాత్ తలపడనుంది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో మ్యాచ్ జరుగనుంది.

# భారత్‌కు భారీ ఎదురుదెబ్బ

**తిలక్ వర్మకు పొట్ట కింది భాగంలో గాయం**

**నాలుగు వారాలు ఆటకు దూరమయ్యే అవకాశం**



టీ20 వరల్డ్‌కప్ ముంగిట భారత్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. యంగ్ బ్యాటర్ తిలక్ వర్మకు పొట్ట కింది భాగంలో గాయమైంది. దీంతో అతడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్న తిలక్?కు ఇటీవల పొట్ట కింది భాగంలో నొప్పి వచ్చింది. వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లి స్కానింగ్ చేయించారు. డాక్టర్ల సూచన మేరకు అతడికి సర్జరీ చేయించారు. ప్రస్తుతానికి అతడి ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉంది.ఈ సర్జరీ కారణంగా తిలక్ వర్మ నాలుగు వారాలు ఆటకు దూరమయ్యే అవకాశం ఉంది. దీంతో ఇదే నెలలో న్యూజిలాండ్‌తో జరగాల్సిన టీ20 సిరీస్?కు అతడు దూరం కానున్నాడు. జనవరి 21 నుంచి న్యూజిలాండ్‌తో జరగాల్సిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌కు తిలక్? ఎంపికైయ్యాడు. కానీ సర్జరీ కావడంతో ఈ సిరీస్?కు తిలక్ అందుబాటులో ఉండడు. అతని స్థానంలో ఇంకో ప్లేయర్?ను ప్రకటించాల్సి ఉంది.అయితే తిలక్ లాంటి హిట్టింగ్ బ్యాటర్ వరల్డ్‌కప్‌కు ముందు గాయపడడం భారత్‌కు పెద్ద దెబ్బ! వచ్చే నెల 07న టోర్నమెంట్ ప్రారంభం కానుంది. అప్పటిలోగా అతడు పూర్తిగా కోలుకొని ఫిట్‌గా అవ్వాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. అయితే తిలక్ ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే వరల్డ్‌కప్‌లో అతడు ప్రారంభ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడాన్ని కచ్చితంగా చెప్పలేం!విజయ్ హాజారేలో హైదరాబాద్ జట్టుకు తిలక్ వర్మ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ టోర్నీలో తొలి నాలుగు మ్యాచ్‌ల్లో హైదరాబాద్ ఓడడంతో క్వాలిఫైయర్స్‌కు అర్హత సాధించలేదు. రీసెంట్‌గా చండీగఢ్, బంగాల్ జట్లతో జరిగిన మ్యాచ్‌ల్లో హైదరాబాద్ విజయం సాధించింది. దీంతో ఇప్పటిదాకా ఆరు మ్యాచ్‌ల్లో నాలుగు ఓడి, రెండింట నెగ్గింది.గతేడాది సెప్టెంబర్‌లో జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో తిలక్ వర్మ అద్భుతంగా పోరాడాడు. 150 పరుగుల ఛేదనలో 53 బంతుల్లో 69 పరుగులతో రాణించి టీమ్‌ఇండియాను గెలిపించాడు. పాకిస్థాన్‌పై ఒత్తిడితో కూడిన మ్యాచ్‌లో తిలక్ పోరాటం అందర్నీ ఆకట్టుకుంది. ఇప్పటిదాకా అతడి కెరీర్‌లో ఇదే అత్యుత్తమ ఇన్నింగ్స్ అనడంలో ఎలాంటి డౌట్ లేదు. కాగా, 2023లో తిలక్ అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. ఇప్పటిదాకా 40 మ్యాచ్‌ల్లో 49 యావరేజ్‌తో 1182 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. స్ట్రైక్ రేట్ 143.98గా ఉంది.

టీమ్‌ఇండియా వరల్డ్‌కప్ జట్టు : అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), సంజు శాంసన్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబె, అక్షర్ పటేల్ ( వైస్ కెప్టెన్), రింకు సింగ్, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, ఇషాన్ కిషన్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి

# నిబంధనలను ఉల్లంఘించిన పాండ్యా

భారత స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా మళ్ళీ వార్తల్లో నిలిచారు. అయితే ఈసారి తన ఆటతోనే కాకుండా, బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణలతో చర్చనీయాంశమయ్యారు. విజయ్ హజారే ట్రోఫీలో బరోడా తరపున ఆడుతున్న పాండ్యా, చండీగఢ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టినప్పటికీ, బోర్డు పెట్టిన ఒక ముఖ్యమైన నిబంధనను పక్కన పెట్టడం ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. నిజానికి న్యూజిలాండ్ వన్డే సిరీస్ కోసం టీమిండియాను సెలక్ట్ చేసినప్పుడు హార్దిక్ పాండ్యా 10 ఓవర్ల బౌలింగ్ చేయడానికి ఇంకా పూర్తి స్థాయిలో ఫిట్ కాలేదని బీసీసీఐ స్పష్టం చేసింది. రాబోయే టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని పాండ్యాను జాగ్రత్తగా కాపాడుకోవాలని నేషనల్ క్రికెట్ అకాడమీ, సెలక్టర్లు భావించారు. కానీ విజయ్ హజారే ట్రోఫీలో చండీగఢ్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ ఏకంగా 10 ఓవర్ల కోటాను పూర్తి చేశారు. ఈ 10 ఓవర్లలో 66 పరుగులు ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టారు. బోర్డు వారించినా కూడా పాండ్యా ఇంత రిస్క్ తీసుకోవడం ఇప్పుడు చర్చకు దారితీసింది. బౌలింగ్‌లో నిబంధనలు పక్కన పెట్టిన పాండ్యా, బ్యాటింగ్‌లో మాత్రం తన విశ్వరూపం చూపించారు. కేవలం 31 బంతుల్లోనే 75 పరుగులు చేసి మైదానంలో పరుగుల వరద పారించారు. ఇతని ఇన్నింగ్స్‌లో 9 భారీ సిక్సర్లు, 2 ఫోర్లు ఉన్నాయి. 240కి పైగా స్ట్రైక్ రేట్‌తో ఆడిన పాండ్యా ప్రతాపానికి బరోడా జట్టు 391 పరుగుల భారీ స్కోరు సాధించింది. సమాధానంగా చండీగఢ్ 242 పరుగులకే కుప్పకూలడంతో బరోడా ఘనవిజయం సాధించింది. గత రెండు మ్యాచ్‌ల్లో పాండ్యా ఏకంగా 20 సిక్సర్లు బాదడం గమనార్హం. ఫిట్‌నెస్ విషయంలో బోర్డు ఆదేశాలను ధిక్కరించినందుకు పాండ్యాకు బీసీసీఐ నుంచి మొట్టికాయలు పడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే టీమ్ మేనేజ్‌మెంట్ లేదా ఎన్‌సీఏ నుంచి ముందస్తు అనుమతి తీసుకున్న తర్వాతే ఆయన బౌలింగ్ చేశారా అనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ అనుమతి లేకుండానే బౌలింగ్ చేసి ఉంటే, భవిష్యత్తులో గాయాల బారిన పడితే అది జట్టుకు పెద్ద లోటు అవుతుంది. ప్రస్తుతం హార్దిక్ పాండ్యా న్యూజిలాండ్‌తో జరగబోయే టీ20 సిరీస్‌కు సిద్ధమవుతున్నారు.

# 4- 1తేడాతో యాషెస్ ఆసీస్ కైవసం

**చివరి టెస్టులోనూ ఆస్ట్రేలియా విజయం**

**5 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్ పై విక్టరీ**



యాషెస్ చివరి టెస్టులోనూ ఆస్ట్రేలియా విజయం సాధించింది. సిడ్నీ వేదికగా జరిగిన ఐదో మ్యాచ్?లో ఇంగ్లాండ్?పై ఆసీస్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. 160 పరుగులు స్వల్ప ఛేదనలో ఆసీస్ 5 వికెట్లు కోల్పోయి లక్ష్యన్ని అందుకుంది. మార్నస్ లబుషేన్ (37), జేక్ వెదరాల్డ్ (34) రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో జోష్ టంగ్ 3, విల్ జాక్స్ 1 వికెట్ దక్కించుకున్నారు. దీంతో ఐదు టెస్టుల యాషెస్ సిరీస్?ను ఆస్ట్రేలియా 4-1 తేడాతో దక్కించుకుంది. అంతకుముందు ఓవర్ నైట్ స్కోరుతో ఐదో రోజు బ్యాటింగ్ కొనసాగించిన ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 342 పరుగులకు ఆలౌట్ అయ్యింది. జాకబ్ బెతెల్ (154 పరుగులు) భారీ సెంచరీతో ఆకట్టుకున్నాడు. హ్యారీ బ్రూక్ (42), బెన్ డకెట్ (42) ఫర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్, వెబ్?స్టర్ చెరో 3, బొలాండ్ 2, నెసర్ 1 వికెట్ తీశాడు. దీంతో ఆస్ట్రేలియా ముందు 160 పరుగుల స్వల్ప లక్ష్యం నిలిచింది. ఈ లక్ష్యన్ని ఆసీస్ 5 వికెట్లు కోల్పోయి 31.2 ఓవర్లలో ఛేదించింది. వికెట్ కీపర్ అలెక్స్ కేరీ (16) విన్నింగ్ షాట్ బాదాడు. కామెరూన్ గ్రీన్ 22 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. "మా జట్టు ప్రదర్శన అద్భుతం. అందరూ సమష్టిగా రాణించారు. ముఖ్యంగా స్టార్క్, హెడ్, క్యారీలు ఈ సిరీస్‌లో నిలిచిపోయే ప్రదర్శన చేశారు" అని ఆసీస్ కెప్టెన్ స్టీవ్ స్మిత్ అన్నాడు. ఇక "మేము ఇంతకంటే బాగా ఆడాల్సింది. కానీ ఆస్ట్రేలియా ఐదు టెస్టుల్లోనూ అద్భుతంగా ఆడింది" అని ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ప్రత్యర్థిని కొనియాడాడు. కాగా, ఈ సిరీస్?లో పాట్ కమిన్స్ గైర్హాజరీలో స్మిత్ 4 టెస్టులకు కెప్టెన్‌గా వ్యవహరించాడు.ఈ సిరీస్?లో ఆసీస్ ప్లేయర్లు రికార్డులు సృష్టించారు. పేసర్ మిచెల్ స్టార్క్ ఈ సిరీస్‌లో 19.9 సగటుతో ఏకంగా 31 వికెట్లు పడగొట్టాడు. దీంతో అతడు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ణ గా ఎంపికైయ్యాడు. అటు బ్యాటింగ్?లో ట్రావిస్ హెడ్ మూడు భారీ సెంచరీలతో రెచ్చిపోయాడు. సిరీస్?లో ఏకంగా 629 పరుగులు సాధించాడు. వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ కూడా 28 డిస్మిసల్స్‌తో ఆకట్టుకున్నాడు. చివరి రోజు ఆటలో థర్డ్ అంపైర్ నిర్ణయం కాంట్రవర్సీ అయ్యింది. ఆసీస్ బ్యాటర్ జేక్ వెదరాల్డ్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు బంతి బ్యాట్‌కు తాకినట్లు అనిపించింది. ఇంగ్లాండ్ అప్పీల్ చేయగా అంపైర్ నాటౌట్ ఇచ్చారు. డీఆర్ఎస్?లో స్నికో మీటర్‌లో చిన్న కదలిక కనిపించింది. అయినా థర్డ్ అంపైర్ నాటౌట్‌గా ప్రకటించడంతో ఇంగ్లాండ్ ఆటగాళ్లు షాక్ అయ్యారు. కెప్టెన్ స్టోక్స్ అంపైర్లతో వాగ్వాదానికి దిగినా ఫలితం లేకపోయింది. ఈ మ్యాచ్?తో ఆసీస్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా కెరీర్? ముగిసింది. అతడికి ఇదే చివరి టెస్టు కావడంతో మైదానంలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. లక్ష్య ఛేదనలో బ్యాటింగ్‌కు వచ్చిన ఖవాజాకు ఇంగ్లాండ్ ఆటగాళ్లు 'గార్డ్ ఆఫ్ హానర్ణ ఇచ్చి గౌరవించారు. అభిమానులు చప్పట్లతో స్టేడియాన్ని హోరెత్తించారు. ఖవాజా తన చివరి ఇన్నింగ్స్‌లో 4 పరుగులు చేసి ఔటయ్యాడు. పెవిలియన్‌కు వెళ్తూ మైదానంలో రాసిన "థంక్యూ ఉజీ" సందేశం వద్ద మోకాళ్లపై కూర్చుని పిచ్‌ను ముద్దాడాడు. ఈ మ్యాచ్‌ను తిలకించేందుకు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్?కు క్రికెట్ అభిమానులు పోటెత్తారు. ఐదు రోజుల్లో కలిపి మొత్తం 2,11,032 మంది ప్రేక్షకులు హాజరయ్యారు. సిడ్నీ మైదానంలో అత్యధిక మంది హాజరైన టెస్టుగా ఈ మ్యాచ్ రికార్డు సృష్టించింది.

# 24 బంతుల్లోనే 10 భారీ సిక్సర్లు

**వైభవ్ సూర్యవంశీ ఊచకోత**



గతేడాది ఐపీఎల్‌లో కేవలం 35 బంతుల్లోనే సెంచరీ బాది వైభవ్ సూర్యవంశీ అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇప్పుడు 2026 ప్రారంభంలోనే సౌతాఫ్రికా పర్యటనలో తన విశ్వరూపాన్ని చూపించాడు. అక్కడ జరుగుతున్న అండర్-19 వన్డే సిరీస్‌లో భాగంగా రెండో మ్యాచ్‌లో కేవలం 24 బంతుల్లోనే 10 భారీ సిక్సర్లతో 68 పరుగులు చేసి ఊచకోత కోశాడు. విదేశీ గడ్డపై, ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్లకు అనుకూలించే సౌతాఫ్రికా పిచ్‌లపై ఈ రేంజ్ హిట్టింగ్ చూసి క్రికెట్ పండితులు నోరెళ్లబెడుతున్నారు. ఇది సౌతాఫ్రికాలో వైభవ్‌కు నమోదైన తొలి 50 స్కోరు కావడం విశేషం. వైభవ్ సూర్యవంశీ కేవలం పరుగులు సాధించడమే కాకుండా, తన దేశం కోసం ఒక భారీ కానుకను సిద్ధం చేస్తున్నాడు. మార్చి 27న వైభవ్ తన 15వ పుట్టినరోజు జరుపుకోనున్నాడు. అయితే ఆ పర్వదినం కంటే ముందే భారత్‌కు అండర్-19 వరల్డ్ కప్ ట్రోఫీని గిఫ్ట్‌గా ఇవ్వాలని కంకణం కట్టుకున్నాడు. జనవరి 15 నుంచి ఫిబ్రవరి 6 వరకు జింబాబ్వే, నమీబియా వేదికలుగా ఈ మెగా టోర్నీ జరగనుంది. ఈ టోర్నీలో వైభవ్ తన బ్యాట్‌తో గనుక భారత్‌ను విజేతగా నిలబెడితే, అతి చిన్న వయ-సులో అండర్-19 వరల్డ్ కప్ గెలిచిన ప్లేయర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. వైభవ్ ఆడుతున్న విధానం చూస్తుంటే టీమిండియాకు మరో విధ్వంసకర ఓపెనర్ దొరికాడనే భావన కలుగుతోంది. గతేడాది మొత్తం రికార్డుల మీద రికార్డులు కొల్లగొట్టిన వైభవ్, ఇప్పుడు అదే ఫామ్‌ను 2026కి కూడా మోసుకొచ్చాడు. అండర్-19 వరల్డ్ కప్‌లో భారత్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్న తరుణంలో, వైభవ్ సూర్యవంశీ కీలక పాత్ర పోషించనున్నాడు. తన 15వ ఏట అడుగుపెట్టకముందే ప్రపంచ క్రికెట్‌లో ఒక కొత్త శకాన్ని లిఖించడానికి ఈ బీహార్ కుర్రాడు సిద్ధమయ్యాడు.




మొదటి నుంచి యాక్షన్ ఫిల్మ్స్ చేస్తూ వచ్చానని మార్పు కోసమే 'ది రాజాసాబ్'లాంటి సినిమా చేశానని అన్నారు ప్రభాస్. ఆయన కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందిన ఫాంటసీ హారర్ థ్రిల్లర్ ఇది. మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ కీలక పాత్రలు పోషించారు. సంజయ్ దత్ ప్రతినాయకుడిగా నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. నేడు సినిమా విడుదల కానుండడంతో థియేటర్ల వద్ద ప్రభాస్ అభిమానుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా 'స్పిరిట్' డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగాతో ప్రభాస్, కథానాయికలు ముచ్చటించారు. సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఒక తరహా కథలకు అలవాటు పడిన హీరోలు అంత త్వరగా మార్పును కోరుకోరని, 'ది రాజాసాబ్'లాంటి సినిమా చేయడానికి కారణం ఏంటని ప్రభాస్‌ను సందీప్ అడిగారు. అందుకు ఆయన స్పందిస్తూ.. 'నా కెరీర్ మొదటి నుంచి యాక్షన్ ఫిల్మ్స్ ఎక్కువగా చేశా. ఒకే జానర్ ఫిల్మ్స్ చేసి బోర్ కొట్టేసింది. ఆ మార్పు కోసమే 15ఏళ్ల కిందట 'డార్లింగ్' చేశా. 'ఇది వర్కవుట్ అయ్యే సినిమా కాద'ని అందరూ అన్నారు. కానీ, బాగా ఆడింది. ఇప్పుడు భారతీయ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయాలి. అందుకే ఇది ప్రయత్నించా. ఇది బామ్మ-మనవడి కథ. ఇందులో బామ్మ భర్త విలన్. అనుకోని పరిస్థితుల్లో ఆ పాడుబడిన మహల్‌కు వెళ్లాల్సి వస్తుంది. అది ఎందుకనేది సినిమా చూడాలి. ఇందులో 'ది రాజాసాబ్'గా నటించేది నేనే. సినిమా ప్రారంభ సమయంలో రెండు, మూడు టైటిల్స్ అనుకున్నాం. చివరకు 'ది రాజాసాబ్' ఓకే చేశాం'అని ప్రభాస్ చెప్పారు. ఈ సందర్భంగా 'స్పిరిట్' మూవీ పోస్టర్ గురించి చర్చ జరిగింది. 'బాహుబలి' చేసిన ఒక హీరోను ఎలా ప్రజెంట్ చేయాలా? అని చాలా ఆలోచించి ఇప్పుడున్న లుక్‌ను విడుదల చేశాం. ప్రభాస్ చేతిలో ఉన్న గ్లాస్ గురించి సోషల్‌మీడియా బాగానే చర్చ జరిగింది. అది ఒక లీటర్ బాటిల్. ఆయన చేతిలో అది గ్లాస్‌లాగానే కనిపిస్తుంది. ఆ సీన్ చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంటుంది. పోస్టర్‌లో ఎక్కువగా తెలుపు మాత్రమే హైలైట్ అయింది. అందుకే మద్యం ఉన్న బాటిల్ అందరి దృష్టిలో పడిందని సందీప్‌రెడ్డి సమాధానం ఇచ్చారు.

## ఏపీలో పెరిగిన టికెట్ ధరలు

### తెలంగాణలో తొలగని ఉత్కంఠ

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ బ్జడెట్ మూవీ 'ది రాజా సాబ్' విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టిస్తోంది, మారుతి దర్శకత్వంలో హారర్-కామెడీ జోనర్‌లో వస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ వింటేజ్ లుక్ ఇప్పటికే సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ సినిమా టికెట్ ధరల పెంపు మరియు బెనిఫిట్ షోలకు సంబంధించి ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా బెనిఫిట్ షోలకు, తర్వాత పది రోజుల పాటు టికెట్ రేట్లను పెంచుతూ ఒక జీవో జారీ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. కానీ తెలంగాణలో మాత్రం ఆ జీవో ఇంకా రాలేదు. రాత్రికే బెనిఫిట్ షోలు, ప్రీమియర్స్ వేయాల్సి ఉండగా ఆ జీవో ఇంకా రాలేదు. అయితే కోర్టు సమయం ముగిశాక ఆ జీవో జారీ అయ్యే అవకాశం ఉందని అంటున్నారు. సాధారణంగా ఏదైనా పెద్ద సినిమాకు ప్రభుత్వం రేట్లు పెంచుతూ జీవో ఇచ్చిన వెంటనే, కొందరు కోర్టులో పిటిషన్లు దాఖలు చేసే అవకాశం ఉంటుంది. దీనివల్ల బుకింగ్స్ ఆగిపోవడం లేదా చివరి నిమిషంలో చిక్కులు ఎదురవడం వంటివి జరుగుతుంటాయి. ప్రభుత్వ జీవో వెలువడిన వెంటనే థియేటర్ యాజమాన్యాలు బుక్‌మైషో సహా ఇతర పోర్టల్స్‌లో బుకింగ్స్ జరిగేలా డేటాను అప్‌డేట్ చేస్తున్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం, నేడు సాయంత్రం 5:30 నుండి 6:00 గంటల మధ్య 'ది రాజా సాబ్' అడ్వాన్స్ బుకింగ్స్ పూర్తిస్థాయి-ంలో ఓపెన్ అయ్యే అవకాశం ఉంది. ప్రభాస్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న బెనిఫిట్ షోలకు (అర్ధరాత్రి లేదా తెల్లవారుజాము షోలు) కూడా లైన్ క్లియర్ అయింది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన కేంద్రాలలో ఈ షోల కోసం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రభుత్వం అనుమతి కూడా దాదాపు ఖాయం కావడంతో ఇప్పుడు రికార్డు స్థాయి వసూళ్లపై చిత్ర యూనిట్ ధీమాగా ఉంది.



## నా పేరుతో బతుకుతున్నారు!

### ఆయన ఎవరో నాకు తెలీదు

### అనసూయ అదిరిపోయే కౌంటర్

నటుడు శివాజీ ఒక వేదికపై మాట్లాడుతూ హీరోయిన్ల దుస్తుల గురించి కామెంట్ చేశారు. అవి సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో ఆయనకు కౌంటర్‌గా యాంకర్, నటి అనసూయ రంగంలోకి దిగారు. ఈ క్రమంలో ఆమె మాట్లాడుతూ.. మహిళలు ఎలాంటి దుస్తులు వేసుకోవాలో ఎవరూ చెప్పాల్సిన పనిలేదని క్లారిటీ ఇచ్చారు. తాము ఏమీ చిన్నపిల్లలం కాదని తెలిపారు. తమ పరిధితో పాటు హక్కులు కూడా తెలుసన్నారు. 'మా ఇష్టానికి మమ్మల్ని బతకనీయండి' అంటూ శివాజీ పేరు ఎత్తకుండానే కౌంటర్ ఇచ్చారు. దీంతో ఆమెపై నెట్టింటి భారీ ట్రోలింగ్ జరిగింది. బూతులతో విరుచుకుపడ్డారు. అయినప్పటికీ ఆమె ఎక్కడా తగ్గలేదు. తిరిగి అదే రేంజ్‌లో సమాధానం చెప్పారు.



కొద్దిరోజులుగా అనసూయ అభిమాన సంఘం పేరుతో కొందరు మీడియా వేదికగా డిబెట్‌లలో పాల్గొంటున్నారు. ఈ అంశంపై ఆమె వివరణ ఇచ్చారు. తాజాగా తన అభిమానులతో మాట్లాడేందుకు ఆమె లైవ్‌లోకి వచ్చారు. ఈ క్రమంలోనే అనసూయ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడినంటూ చెప్పుకునే వ్యక్తిపై కామెంట్ చేశారు. ఫ్యాన్స్ అనే పదం నన్ను చాలా ఇబ్బంది పెడుతుంది. నా పేరుతో కొన్ని సోషల్‌మీడియా పేజీలు, సంఘాలు ఉన్నా.. వారు నన్ను కలిసినప్పుడు మంచిగానే మాట్లాడుతాను. నిజాయితీగా ఉన్నవారితో టచ్‌లో కూడా ఉంటాను.

నాపై కొందరు చాలా కష్టపడి రీల్స్ చేస్తారు.. వాటిని నేను షేర్ చేస్తూ ఉంటాను. ఇప్పుడు నాపేరు చెప్పుకుని తెరపైకి వచ్చిన వ్యక్తి ఎవరో నాకు తెలియదు. అతని మాటలను నేను ఏకీభవించను. అతను ఎలా వచ్చారో నాకు తెలియదు. ఈ చర్చలో పాల్గొన్న వారు ఎవరో కూడా నాకు తెలియదు. వాళ్లు ఎప్పుడూ కూడా నన్ను కలవలేదు. నా పేరు ఉపయోగించుకుని వారు బతుకుతున్నారు.. అంటూ అనసూయ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడినంటూ డిబేట్స్‌లలో పాల్గొంటున్న వ్యక్తిపై ఆమె కామెంట్ చేశారు.



## ఎన్టీఆర్‌తో కార్తికేయ సినిమా

మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఎప్పటినుండో ఓ కథ రెడీ చేస్తున్నారు. అదే లార్డ్ కార్తికేయ సుబ్రహ్మణ్య స్వామి కథ. ఈ సినిమాకు గాడ్ ఆఫ్ వార్ అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్టు వార్తలు ఎప్పటినుండో వినిపిస్తున్నాయి. అయితే ఈ సినిమాను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో చేస్తున్నట్టు లాంగ్ బ్యాక్ ఒక అనౌన్స్ మెంట్ కూడా ఇచ్చారు. హ్యాట్రిక్స్ హిట్స్ తర్వాత అల్లు అర్జున్- త్రివిక్రమ్ కాంబోలో ఒక భారీ మైథలాజికల్ చిత్రానికి శ్రీకారం చుట్టారు. కాని పుష్ప హిట్ తర్వాత త్రివిక్రమ్ సినిమా నుండి బన్నీ స్టెప్ అవుట్ అయ్యాడు. ఆ ప్లేస్ లోకి జూనియర్ ఎన్టీఆర్ వచ్చి చేరాడు. భారీ విజువల్స్, గ్రాండ్ సెట్స్, గ్లోబల్ స్టాండర్డ్స్‌తో రూ.1000 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమా ఉంటుందని ఇండస్ట్రీ సర్కిల్స్ లో వినిపించింది. . త్రివిక్రమ్ మార్క్ షార్ప్ డైలాగ్స్, మైథలాజికల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమాను ప్రపంచ స్థాయి ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందించనున్నారని టాక్ నడిచింది. అయితే ఇటీవల ఈ కథ మళ్లీ అల్లు అర్జున్ కాంపౌండ్ లోకి వచ్చిందని బాలీవుడ్ నుండి ఫీలర్లు వదిలారు. దాంతో ఈ సినిమాపై గందరగోళం నెలకొంది. తాజాగా సితార నాగవంశీ అనగనగ ఒక రాజు ట్రైలర్ ఈవెంట్ లో మాట్లాడుతూ ' కాలర్ లు ఎగరేయడం ఇప్పుడు ఎందుకులే. మే నెల నుండి కాలర్ ఎగరేద్దాం అని చెప్పాడు. దాంతో ఈ మూవీ జూనియర్ ఎన్టీఆర్ తోనే ఉంటుందని చెప్పకనే చెప్పేసాడు నాగవంశి. అన్ని అనుకున్నట్టు జరిగితే 2027 ఫిబ్రవరి లేదా మార్చిలో ఎన్టీఆర్ - త్రివిక్రమ్ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది.

## ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అనగనగా ఒక రాజు




రాజుగారి పెళ్లి ఏడుతరాలు గుర్తిండిపోతుందంటూ నవ్వులు పూయిస్తున్నారు నవీన్ పొలిశెట్టి. ఆయన ప్రధానపాత్రలో మారి తెరకెక్కించిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అనగనగా ఒక రాజు' . మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా సందడి చేయనున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. అందులో నవీన్ తన మార్క్ కామెడీతో ఆకట్టుకుంటున్నారు. ఇప్పటికే పలు విజయవంతమైన చిత్రాలు అందించిన నవీన్ ఇప్పుడు అనగనగా ఒకరాజుతో వస్తున్నాడు.




## మన శంకర్ వరప్రసాద్ గారు నుంచి హుక్‌స్టెప్ సాంగ్

చిరంజీవి కథానాయకుడి అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు'. నయనతార కథానాయిక. వెంకటేశ్ కీలక పాత్ర పోషించారు. జనవరి 12న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రంలో 'హుక్ స్టెప్' సాంగ్‌ను విడుదల చేశారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఈ సాంగ్‌ను టెలికాస్ట్ చేయగా, అభిమానులే కాదు, వెంకటేశ్, అనిల్ రావిపూడి కూడా ఈ పాటకు డ్యాన్స్ వేశారు. భీమ్స్ సిసిరోలియో స్వరాలు సమకూర్చిన ఈపాటను బాబా సెహగల్ ఆలపించారు. ఇప్పటివరకూ ఈ చిత్రం నుంచి వచ్చిన పాటల్లో ఇదే హైలైట్ కావడం గమనార్హం. అంతేకాదు, సోషల్‌మీడియాను కూడా ఓ ఊపు ఊపేయడం ఖాయం.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

# సర్పంచుల సంఘం అధ్యక్షుడి రేసులో పెద్ద పుల్లయ్య..



**నేటి సాక్షి, నారాయణపేట, (ఇమామ్ సాబ్),** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని రాకుండా గ్రామంలో ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన భారీ మెజార్టీతో గెలుపొందిన గాదం పుల్లయ్య మరికల్ మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక కోసం రంగం సిద్ధం చేస్తున్నట్లు వివిధ గ్రామాలలో పలువురు గ్రామాల సర్పంచులు చర్చించుకుంటున్నారు. మరికల్ మండలంలో గాదం పుల్లయ్య అందరితో కలిసి మెలిసి మంచిగుంటారని వివిధ గ్రామాల సర్పంచులు చర్చించుకుంటున్నారు. బీసీ కులానికి చెందిన రాకుండ గ్రామ సర్పంచ్ గాదం పుల్లయ్య రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి తో మంచి గుర్తింపు ఉందని మండలం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులతో పాటు పలువురు చర్చించుకుంటున్నారు. వచ్చే నెలల్లోపు మరికల్ సర్పంచ్ల సంఘం ఎన్నికలు నిర్వహించనున్నట్లు మండలంలో వివిధ గ్రామాల సర్పంచులు చర్చించుకుంటున్నారు. మరికల్ మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా అధ్యక్షుడిగా రాకుండా గ్రామానికి చెందిన సర్పంచ్ గాదం పుల్లయ్యని ఎన్నిక చేసే మెండుగా అవకాశం ఉన్నట్లు మరికల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు నాయకులు చర్చించుకుంటున్నారు.

# కిష్టన్న కుటుంబాన్ని పరామర్శించిన గ్రామ సర్పంచ్

### రూ.5, వేల ఆర్థిక సహాయం...



**నేటి సాక్షి, నారాయణపేట,(ఇమామ్ సాబ్ ):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని రాకుండా గ్రామంలో కిష్టన్న అనే వృద్ధుడు అనారోగ్యంతో గురువారం మృతి చెందడం జరిగింది. మృతి చెందిన కిష్టాపురం కిష్టన్న కుటుంబ సభ్యులను రాకుండ గ్రామ సర్పంచ్ గాదం పుల్లయ్య పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ, 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామ సర్పంచ్ వెంట గ్రామ ఉపసర్పంచ్ నరేష్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు నరహరి, నాయకులు ఆంజనేయులు మొగులయ్య కిష్టన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన



**నేటి సాక్షి- మేడిపల్లి** : మేడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామంలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్, మాట్లాడుతూ వరి, మొక్కజొన్నపంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు వలన రైతుకు నాలుగవ సంవత్సరం నుండి దిగుబడి వస్తున్నందు వలన ఈ నాలుగు సంవత్సరాలు రైతులు తమ సాంప్రదాయ పంటలైన కూరగాయలు, పసుపు, మొక్కజొన్న, ప్రత్తి, పప్పు దినుసులకు సంబంధించిన ఇతర పంటలను అంతర పంటలుగా వేసుకొని లాభాలు పొందవచ్చని తెలిపారు. ఆయిల్ పామ్ సాగులో కోతుల బెడద, అడవి పందుల బెడద మరియు చీడపీడలు, అకాల వర్షాలు, వడగండ్ల వానల వలన ఎలాంటి నష్టం ఉండదని తెలిపారు. ఆయిల్ పామ్ మార్కెటింగ్ విషయంలో రైతులకు ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా ప్రభుత్వం పైన నమ్మకం ఉంచి జగిత్యాల జిల్లాకు కేటాయించిన లోహియా ఎడిబుల్ అయిల్స్ కంపెనీ ద్వారా కొనుగోలు చేసే విధంగా ఒప్పందం చేయబడింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్లకుంట గ్రామ సర్పంచ్ సుమలత ,ఉప సర్పంచ్ జలంధర్ రెడ్డి , Aeo రాధ , HEO అనిల్ కుమార్, లోహియా కంపెనీ ఫీఎ శ్రావణ్, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# రోడ్డు భద్రత మనందరి భాద్యత

- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్
- 'జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం - 2026' బైక్ ర్యాలీ కార్యక్రమం విజయవంతం,



**నేటి సాక్షి - జగిత్యాల(రాధారపు నర్సయ్య):** జగిత్యాల జిల్లాలో రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆధ్వర్యంలో 'జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం – 2026' బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం – 2026 బైక్ ర్యాలీని జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఘనంగా ప్రారంభించారు.

### రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యం

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యమని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉందన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని హెచ్చరించారు. అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. లైసెన్స్ లేకుండా వాహనం నడపకూడదన్నారు. వాహన పత్రాలు సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు. రోడ్ సేఫ్టీ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ ర్యాలీ కలెక్టరేట్ నుండి కొత్త బస్టాండ్ వరకు కొనసాగింది.'హెల్మెట్ ధరించండి – ప్రాణాలు కాపాడుకోండి' అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో అధికారులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ)బి.ఎస్. లత, జిల్లా అధికారులు, రవాణా శాఖ, పోలీస్, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ స్థాయిల అధికారులు, ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్పు క్రీడల భారీ ర్యాలీ

**నేటి సాక్షి, నారాయణపేట (ఇమామ్ సాబ్):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం సీఎం కప్పు క్రీడల ర్యాలీ కార్యక్రమాన్ని మరికల్ పట్టణంలోని వివిధ వార్డులలో నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో మరికల్ మండల ఎంఈఓ మహమ్మద్ కరిముల్లా, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్. సూర్య మోహన్ రెడ్డి, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరన్న, మరికల్ ఎస్సై రాములు, మరికల్ గ్రామ సర్పంచ్ గుప చెన్నయ్య, ఉపసర్పంచ్ కటికే కాజా, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు మరికల్ గ్రామ అధ్యక్షులు హరీష్ కుమార్, రామకృష్ణారెడ్డి, ఎల్. రాములు,నాగరాజు, గోవర్ధన్, బొంత మొగులయ్య, పెంట మీద రఘు,మరికల్ గ్రామంలోని వివిధ వార్డు సభ్యులు సభ్యులు, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# యువజన పోరు'ను విజయవంతం చేద్ధాం..



- కూటమి పాలనలో ఆ ముగ్గురుకే ఉద్యోగాలు
- పేద విద్యార్థులు, యువతకు నమ్మక ద్రోహం
- చంద్రబాబు సర్కారుపై చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఆగ్రహం

**నేటి సాక్షి తిరుపతి :** చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యార్థి, సంఘాల పోరాటాలను అణచివేయడానికి అక్రమ కేసులు పెట్టడం, రౌడీషీట్లు ఓపెన్ చేయడం వంటి అనైతిక చర్యలకు పాల్పడుతున్నారని రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఆరోపించారు. గురువారం తిరుపతి బైరాగిపట్టెడలోని సీపీఎం కార్యాలయంలో అన్ని విద్యార్థి సంఘాల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, యువతపట్ల అక్రమ కేసులు పెట్టి వేదింపులకు గురిచేస్తోందని, విద్యార్థి సంఘాలకు విద్యాసంస్థల్లోకి అనుమతులు లేకుండా జీఓలు తెచ్చిందని అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం యువతపై చేస్తున్న అక్రమ దాడులు, కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేస్తూ ఈనెల9వ తేదీన తిరుపతి ఆర్డీఓ కార్యాలయం వద్ద యువజన పోరును నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆ నిరసనకు వందలాదిగా విద్యార్థులు, యువత తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.

### ఆ ముగ్గురుకే ఉద్యోగాలు

ఎన్నికల్లో వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు ఇప్పిస్తామని ఉన్నత చదువులు పూర్తయ్యేలోపు ఉద్యోగం, ఉపాధి చూపుతామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక ఆ మాట మరచిపోయిందని హర్షిత్‌రెడ్డి విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముగ్గురుకి మాత్రమే ఉద్యోగం వచ్చిందన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రిగా పవన్‌కల్యాణ్, విద్యాశాఖా మంత్రిగా నారా లోకేష్‌లకు మాత్రమే ఉద్యోగ అవకాశం కలిగిందని విమర్శించారు. రాష్ట్రంలో లక్షలాది మంది యువత ఉద్యోగాల కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తోందని, వారందరికీ జాబ్ క్యాలండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### అప్పుడు అడ్డుకున్నారు.. ఇప్పుడు వదిలేశారు..

గత ప్రభుత్వంలో ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేస్తుంటే ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసి అడ్డుకున్న టీడీపీ పెద్దలు ఇప్పుడు ఆ బకాయిలతో పాటు రెండేళ్లుగా కట్టాల్సిన ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను ఎందుకు చెల్లించలేదని హర్షిత్‌రెడ్డి ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వ పెద్దలకు విద్యార్థులకు మంచి చేయాలని ఆలోచన వుంటే ఇలా వదిలేసేవారాని నిలదీశారు. విద్యార్థులకు న్యాయం జరగాలన్నా, యువతకు మంచి జరగాలన్నీ మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రతిపక్ష పార్టీల విద్యార్థి విభాగం, యువజన విభాగాల అధ్యక్షులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# మోహిత్‌రెడ్డిని కలసిన రజన సంఘం

**నేటి సాక్షి తిరుపతి:** చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గురువారం పలువురు రజక సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్రమ కేసులో అరెస్టయిన చెవిరెడ్డి ఆరోగ్యం గురించి అడగి తెలుసుకున్నారు. రాజకీయ కక్షలతో చంద్రబాబు ప్రభుత్వం చెవిరెడ్డి కుటుంబాన్ని ఇంతలా వేదించడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని కలసిన వారిలో రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు, ఏపీ రజక వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మీసాల రంగన్న, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రజక విభాగం అధ్యక్షులు పన్నీటి కాశయ్య, వైఎస్ ఆర్సిపి కడప జిల్లా ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు గోటూరి వెంకటేష్, పీలేరు మార్కెటింగ్ కమిటీ మాజీ సభ్యులు మద్దిరాల మల్లికార్జున, రణధీరపురం ఉపసర్పంచి మల్లెమొగ్గల ఉమాపతి, తిరుపతి రూరల్ బిసి సెల్ నాయకులు బెల్లంకొండ అంజి, చిత్తూరు జిల్లా వైఎస్ ఆర్సిపి రజకవిభాగం అధ్యక్షులు బిఎన్ ప్రకాష్‌లు వున్నారు.



# నూతన అధ్యక్ష, కార్యదర్శుల ప్రమాణ స్వీకారం

- ప్రమాణం చేయించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- బాధ్యతలు అప్పగించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్



**నేటి సాక్షి - తిరుపతి, చిత్తూరు:** చిత్తూరు జిల్లా కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎంపికైన టిడిపి చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరిల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు దైవసాక్షిగా నూతన అధ్యక్ష, కార్యదర్శులతో ప్రమాణం చేయించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ ఔన్నత్యానికి అనుగుణంగా పనిచేయాలి ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నాయకత్వంలో పార్టీ మరింత బలంగా ముందుకు సాగుతోందన్నారు. పార్టీ ఔన్నత్యాన్ని చాటి చెప్పేలా నూతన అధ్యక్ష, కార్యదర్శులు బాధ్యతాయుతంగా, చిత్తశుద్ధితో తమ కర్తవ్యాలను నిర్వర్తించాలని సూచించారు.

### బాధ్యతల అప్పగింత

ఇంతకుముందు చిత్తూరు పార్లమెంటు జిల్లా టిడిపి మాజీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న కోదండ యాదవ్ నూతన అధ్యక్ష, కార్యదర్శులకు అధికారికంగా బాధ్యతలు అప్పగించి, శుభాకాంక్షలు తెలిపారు.

### ప్రముఖుల హాజరు

ఈ కార్యక్రమానికి నగర మేయర్ కుమారి అముద, ఎమ్మెల్యేలు గురజాల జగన్ మోహన్, మురళీ మోహన్, భాను ప్రకాష్, ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర కార్పొరేషన్ వైస్ చైర్మన్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీలు దొరబాబు, గౌనివారి శ్రీనివాసులు, పీకేఎం చైర్మన్ డా. సురేష్ బాబు, చూడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్యే మనోహర్, టిడిపి అధికార ప్రతినిధి వెంకటీల సురేంద్ర కుమార్, సీనియర్ నాయకులు చంద్రప్రకాష్, మోహన్, మాజీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### స్థానిక ఎన్నికల్లో టిడిపి జెండా రెపరెపలాడాలి

అందరి సమన్వయంతో తెలుగుదేశం పార్టీని విజయపథంలో ముందుకు నడిపించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి జెండా రెపరెపలాడేలా నూతన అధ్యక్ష, కార్యదర్శులు నాయకత్వం వహించాలని నేతలు సూచించారు. అధ్యక్ష, కార్యదర్శుల పదవులకు వన్నె తీసుకురావాలని ఆకాంక్షించారు.

# కరెన్సీ నోట్లపై డా.బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రించాలి



- సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరశురాం

**నేటి సాక్షి - ధర్మారం:** కరెన్సీ నోట్లపై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని డిమాండ్ చేస్తూ కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరశురాం కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

### జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడికి వినతిపత్రం

గురువారం ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద, జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పరశురాం మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్రంను కలిసి, కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించేందుకు కృషి చేయాలని వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఈ అంశంపై స్పందించిన ఎస్సీ కమిషన్ సభ్యులు వెంటనే ఆర్బీఐ గవర్నర్, కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ మంత్రికి లేఖ రాసినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన సమాచారం మెయిల్, రిజిస్టర్ పోస్టు ద్వారా తమకు అందిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎస్సీ కమిషన్ సభ్యుడికి కృతజ్ఞతలు తెలియజేశారు.

### కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి

కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించడం న్యాయమైన డిమాండ్ అని, దీనిపై ఆర్థిక వ్యవహారాల శాఖ సానుకూలంగా పరిశీలించి కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని పరశురాం కోరారు. కేంద్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఈ అంశంపై బాధ్యతగా స్పందించాలని డిమాండ్ చేశారు.

### మార్చి 5న ఢిల్లీలో 'దండోరా' కార్యక్రమం

ఇంతవరకు ఈ డిమాండ్ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, మార్చి 5న ఢిల్లీలో 'దండోరా' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అలాగే ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా జరిగే అన్ని కార్యక్రమాల్లో ఈ అంశాన్ని ప్రస్తావించి, ప్రజల మద్దతు కూడగట్టాలని పిలుపునిచ్చారు.

### పాల్గొన్న నాయకులు

ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి, ఎర్రగుంటపల్లి సర్పంచ్ దూడ ప్రియాంక తిరుపతి, కొత్తూరు మాజీ సర్పంచ్ మద్దెల నరసయ్య, నాయకులు సుంచు మల్లేశం, నేరువట్ల మహేందర్, నేరువట్ల రవి, బొల్లి నందయ్య, పుల్లకొల్ల లింగమూర్తి, ఇరుగురాల రాజనర్సయ్య, బొల్లి రాజం, సంఘోమ్ రాజ్ కుమార్, తీగుట్ల ప్రణయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ హుండీ ఆదాయం





**నేటి సాక్షి - న్యూస్ చౌడేపల్లి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అన్నమయ్య జిల్లా, చౌడేపల్లి మండలం, దిగువపల్లి గ్రామంలో ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానంలో గురువారం (08-01-2026) హుండీ లెక్కింపు నిర్వహించారు.

### 31 రోజుల్లో భారీ ఆదాయం

హుండీ లెక్కింపు ప్రకారం గత 31 రోజుల కాలానికి గాను దేవస్థానానికి

**నగదు రూపంలో:** 48,85,165/-
**బంగారం:** 19 గ్రాములు
**వెండి:** 292 గ్రాములు

### విదేశీ కరెన్సీ:

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ శ్రీలంక - 20 రూపాయల నోటు (1)అలాగే శ్రీ రణభేరి గంగమ్మ దేవస్థానం ఆదాయం 28,943/-గా నమోదైనట్లు అధికారులు తెలిపారు.

### అధికారుల పర్యవేక్షణలో లెక్కింపు

ఈ హుండీ లెక్కింపును దేవస్థాన ఉప కమిషనర్ & కార్యనిర్వహణాధికారి జె. ఏకాంబరం, చిత్తూరు జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి కె. చిట్టెమ్మ,

### చౌడేపల్లి పోలీస్ సిబ్బంది,

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ - చౌడేపల్లి శాఖ సిబ్బంది, దేవస్థాన అర్చకులు మరియు సిబ్బంది సమక్షంలో పారదర్శకంగా నిర్వహించారు.

### భక్తుల విశేష భక్తిశ్రద్ధ

భక్తులు పెద్ద సంఖ్యలో హుండీలో కానుకలు సమర్పించడంతో దేవస్థానానికి గణనీయమైన ఆదాయం లభించిందని అధికారులు తెలిపారు. ఈ ఆదాయాన్ని దేవస్థాన అభివృద్ధి, భక్తుల సౌకర్యాల పెంపుకు వినియోగించనున్నట్లు వెల్లడించారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీలు

### రాయపాటి మురళిమోహన్





**నేటి సాక్షి పాములపాడు:** మండల కేంద్రమైన పాములపాడులో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మండల స్థాయి సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ పత్రిక ముఖంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరం నుంచి సంక్రాంతికి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని, మండల కేంద్రమైన పాములపాడు లో శ్రీ చౌడేశ్వరి దేవాలయం ఆవరణంలో ఈనెల 13వ తేదీన ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి పోటీలు ప్రారంభమవుతాయి. విజేత బహుమతులు పట్టు చీరలు, చీరలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే ప్రతి మహిళలకు "గిఫ్ట్ బహుమతులు" అందజేస్తామని తెలిపారు. కావున ఈ పోటీలో పాల్గొనే మహిళలు తమ పేర్లను 8686672818కు కాల్ చేసి తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలిపారు.

# ఉపాధ్యాయుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ..



**నేటి సాక్షి,చిలుకూరు:** ఈరోజు చిలుకూరు మండలంలోని బేతవోలు హైస్కూల్ నందు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(STU) 2026 నూతన సంవత్సర క్యాలెండర్ని మండల విద్యాధికారి గురవయ్యచే ఆవిష్కరించబడినది ఇట్టి కార్యక్రమంలో చిలుకూరు మండల విద్యాధికారి మాగి గురవయ్య చిలుకూరు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(stuఅధ్యక్షులు సురగాని లింగయ్య ప్రధాన కార్యదర్శి పుట్టపాక నరసింహారావు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓరుగంటి నాగేశ్వరరావు మండల నాయకులు రామిశెట్టి రామ నరసయ్య కొండ ధన మూర్తి ముదిగొండ సురేష్ వాసంశెట్టి నాగేశ్వరరావు దొంగరి శ్రీను కంపసాటి కృష్ణ బాల్దురికల్పన దొంగరి వెంకటేశ్వర్లు కోనకంచి కరుణాకర్ కొండా రామాంజనేయులు బెక్కం వెంకటేశ్వర్లు గండు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని పిఆర్సిని వెంటనే ప్రకటించాలని 317 జీవోని రద్దు చేయాలని జిపిఎఫ్ పెన్షన్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని సిపిఎస్‌ని రద్దుచేసి పూర్తిస్థాయిలో పాత పెన్షన్ విధానంను పునరుద్దించాలని కోరారు

# రైతులందరికీ యూరియా పంపిణీ

### మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి

**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** మండలంలోని రైతులందరికీ యూరియాని పంపిణీ



చేస్తున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి, అన్నారు చౌడేపల్లి మండలం పంచాయతీ కేంద్రం పెద్ద కొండా మరి రైతు సమాచార కేంద్రంలో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ,కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అన్నారు అర్హత గల రైతులందరికీ యూరియాను సరఫరా చేస్తారన్నారు, అందించే సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలన్నారు తద్వారా ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పూల చంద్రమౌళి ఆవుల రామచంద్రయ్య నాయకులు అధికారులు పాల్గొన్నారు

## నామకరణ మహోత్సవానికి హాజరైన కొప్పుల



**నేటి సాక్షి, ఎండపల్లి:** మండల పరిధిలోని మారేడుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహ్మద్ రహీం కూతురు నామకరణ మహోత్సవం గురువారం నిర్వహించగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. దీనికి ముందు గ్రామ పంచాయితీ అవరణలో స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరచడంతో గెలుపొందిన ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువలతో సన్మానించి తాజా రాజకీయ పరిస్థితుల గూర్చి చర్చించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింహచలం జగన్, శానబండ సర్పంచ్ గాధం బాస్కర్, తాజా మాజీ గ్రామ సర్పంచ్ గంధం లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు వ్యాల్ల రాంరెడ్డి, పడిదం నారాయణ, పడిదం వెంకటేష్, మారం జగన్మోహన్ రెడ్డి, ఆరెల్లి బాబా రాజ్, గంధం రవి, గౌరి చిరంజీవి, గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము సంజీవ్, వనం రామనయ్య, అరికిల్ల మహేంధర్, ఉప్పు రాజయ్య, శేరే సత్తయ్య, రాజిరెడ్డి, జితేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల నూతన కమిటీ ఎన్నిక



**నేటి సాక్షి - జగిత్యాల (పూరెల్ల బాపు):** జిల్లాలోని సీనియర్ దివ్యాంగ నాయకులచే నూతన కమిటీ ఎన్నిక జరిగింది, ఈ కమిటీ ఎన్నిక దాదాపు 90 నుండి 120 మంది దివ్యాంగా నాయకుల చేత ఎన్నిక నిర్వహించి భవిష్యత్తు ప్రణాళిక కార్య నిర్వహణ కొరకు మరియు హక్కుల సాధన గురించి అధ్యక్ష, ఉపాధ్యక్ష నియోజకవర్గ మరియు మండల స్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు కాగా, కమిటీ పార్టీలకు అతీతంగా, వ్యక్తిగత ప్రయోజనాలకు తావు లేకుండా పారదర్శకంగా కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగిందనీ తెలిపారు. జగిత్యాల జిల్లా దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడిగా లంక దాసరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా అస్గర్ మహమ్మద్ ఖాన్, మేక అంజయ్య, ముత్తు మహేష్, ఎడిపెల్లి శ్రీనివాస్, మాసం నరసయ్య, ఎండి ఆఫీజా, బూతగడ్డ అంజన్న, ప్రధాన కార్యదర్శి: బొలిశెట్టి రాజేష్, అన్నపు రాజేందర్. కోశాధికారిగా గొల్లపల్లి శ్రీధర్ పెగడపల్లి, సంయుక్త కార్యదర్శి: మడిశెట్టి రాజు, పోచమ్మ లలిత, గౌరవ సలహాదారులు: గుడిసెల గంగాధర్ (సర్పంచ్) గౌరిశెట్టి చంద్రశేఖర్ మరియు కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.




**నేటి సాక్షి తొగుట :** తుక్కాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబమైన చిక్కుడు రేణుక కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 9000 రూపాయల చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిక్కుడు (మాస్టి) కళావతి స్వామి ముదిరాజ్, బోయిని బాలరాజు ముదిరాజ్ మాజీ వార్డ్ మెంబర్, వార్డ్ మెంబర్ గొడుగు శ్రీశైలం, లింగాల మహేష్ వార్డ్ మెంబర్, చిక్కుడు సాయిరాజ్ వార్డ్ మెంబర్, సింధు మహేష్ వార్డ్ మెంబర్, బోయిని లక్ష్మణ్, బరేంకల కరుణాకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామంలో గ్రామ సభ



**నేటి సాక్షి తొగుట:** సభలో గ్రామ సర్పంచ్ శ్రీమతి చిక్కుడు (మాస్టి) కళావతి స్వామి ముదిరాజు మరియు ఉప సర్పంచ్ బోయిని కవిత బాలరాజు ముదిరాజ్ మరియు వార్డు సభ్యులు.గొడుగు శ్రీశైలం, ముదిరాజ్, గోపాల రమేష్ ముదిరాజ్ ,చిక్కుడు సాయిరాజ్ ముదిరాజ్, సింధు మహేష్, లింగాల మహేష్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నర్సింగరావు, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం యాదగిరి గౌడ్, కారోబార్ వుల్లెంగల యాదగిరి, ఆశ వర్కర్స్, చిక్కుడు స్వరూప, అంగన్వాడీ టీచర్సలు గజ్జల రేణుక, దూలం రేణుక, సిఎ లింగాల భవాని, బొంబాయి వెంకటి, బోయిని లక్ష్మణ్ నక్క యాదయ్య గ్రామ ప్రజలు, యువకులు,పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనటం జరిగింది.

# క్లెయిమ్ చెక్కుల పంపిణీ...



**నేటి సాక్షి .చిలుకూరు :** చిలుకూరు మండల ఆర్లగూడెం: ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన PMJJBY కింద ప్రయోజనదారులకు క్లెయిమ్ చెక్కులను తెలంగాణ గ్రామీణ బ్యాంకు చిలుకూరు శాఖ వారు ఆర్లగూడెం గ్రామంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ాణవీ వెంకట నాగ ప్రసాద్, బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ అశోక్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సమత, ాూవీ వీరబాబు, పంచాయితీ కార్యదర్శి ప్రభాకర్, జఖీూ కౌన్సిలర్లు, VOA శైలజ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మృత్యువాత పడ్డ ఖాతాదారుల కుటుంబ సభ్యులు కన్నెకంటి సైదులు, ముదిగొండ సతీష్, షేక్ సలీం పాషా లకు మూడు బీమా క్లెయిమ్ చెక్కులను బ్యాంకు అధికారులు అందించినారు. PMJJBY పథకం ద్వారా ప్రతి సభ్యునికి మరణం సంభవించిన సందర్భంలో రూ.2 లక్షల బీమా లాభాలు అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం అందించేటటువంటి PMSBY PMJJBY ఇన్సూరెన్స్ లు కలిగి ఉండాలని LDM వెంకట నాగ ప్రసాద్ గ్రామ ప్రజలనుద్దేశించి మాట్లాడారు.

# చలో మార్లవాయి ఏర్పాట్ల పరిశీలన






- హైమెండార్ఫ్ దంపతుల 39వ వార్షికోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్

**నేటి సాక్షి - కొమరం భీమ్ ఆసిఫాబాద్** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, జైనూర్ మండలం, మర్లవాయి గ్రామంలో ఆదివాసీ ఆత్మబంధువులు కే.శే. ప్రొఫెసర్ హైమెండార్ఫ్ & బెట్టి ఎలిజబెత్ దంపతుల 39వ వార్షికోత్సవం (చలో మార్లవాయి) కార్యక్రమ నిర్వహణకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీమతి నితికా పంత్, ఐపీఎస్ శుక్రవారం పరిశీలించారు.

### హైమెండార్ఫ్ మ్యూజియం సందర్శన

ఈ సందర్భంగా ఎస్పీ మర్లవాయి గ్రామాన్ని సందర్శించి హైమెండార్ఫ్ మ్యూజియాన్ని పరిశీలించారు. ఆదివాసీల జీవన విధానం, సంప్రదాయాలు, సంస్కృతి, అలాగే హైమెండార్ఫ్ దంపతులు ఆదివాసీ సమాజానికి అందించిన విశేష సేవలపై అవగాహన పొందారు.

### గ్రామస్తులతో మమేకమై సేవా కార్యక్రమాలు

అనంతరం గ్రామవాసులతో మమేకమై మాట్లాడిన ఎస్పీ గారు వారికి బెడ్‌షీట్లు పంపిణీ చేశారు. అలాగే గ్రామంలోని పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి, విద్య ప్రాముఖ్యత, క్రమశిక్షణ, మంచి అలవాట్లు పాటించాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు బిస్కెట్లు పంపిణీ చేసి ప్రోత్సహించారు.

### భద్రతపై కీలక సూచనలు

39వ వార్షికోత్సవ కార్యక్రమ నిర్వహణకు సంబంధించి

### భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎస్పీ గారు స్పష్టమైన సూచనలు చేశారు. కార్యక్రమం రోజున శాంతిభద్రతలకు భంగం కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

# రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఉండవు





**నేటిసాక్షి, మెట్‌పల్లి (భూరం లక్ష్మణ్):** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్‌లు తీసుకునే విద్యార్థులకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఉండవని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య తెలిపారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం రోజున బడి - బాట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.సంజీవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య మాట్లాడుతూ, దోస్త్ ద్వారా కళాశాలలో అడ్మిషన్ లు జరుగుతాయని,ఆ సమయంలో విద్యార్థులకు మొదటి దశలో రిజిస్ట్రేషన్ ఛార్జీల పేరుతో సుమారు రెండు వందల రూపాయలను ప్రభుత్వానికి చెల్లించ వలసి ఉంటుందని, రెండవ దశలో మాత్రం సుమారు నాలుగు వందల రూపాయలు చెల్లించ వలసి ఉంటుందని అన్నారు.అందువల్ల మొదటి దశలోనే విద్యార్థులు అధిక సంఖ్యలో చేరాలని హితవు పలికారు.ఈ కళాశాలలో చేరిన విద్యార్థులకు రిజిస్ట్రేషన్ ఛార్జీలను తామే భరిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు మధు, సంతోష్, రికార్డు అసిస్టెంట్ శ్రీనివాస్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ప్రారంభించిన అజ్మీరా శ్యామ్ నాయక్

**నేటి సాక్షి, కొమరం భీం ఆసిఫాబాద్:**ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గొడవెల్లి కాంట కాలనీ, పైకాజీ నగర్ కాలనీల్లో ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ అజ్మీరా శ్యామ్ నాయక్ గారు పర్యటించి, సైడ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు, కల్వర్టుల నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ శ్రీమతి ఇరుకుల మంగ గారు, ఏఎంసీ వైస్ చైర్మన్ గాజుల రవీందర్ గారు, ఆత్మ చైర్మన్ గడ్డల సత్యనారాయణ గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి నిజాం గారు, మోదం సుదర్శన్ గౌడ్ గారు, ఏఎంసీ డైరెక్టర్లు గాజుల జక్కన్న, విశ్వనాథ్, మోర్లే మారుతి పటేల్, వెంకటేష్, అజ్మీరా అబ్బు, వెంకటేష్ సాయి తదితరులు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



TGTEL/25/A1737 | NETI SAKSHI

# కలెక్టర్‌ని కలిసిన జర్నలిస్టుల సంఘం



**నేటి సాక్షి - జగిత్యాల(పూరెళ్ల బాపు):** తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం (టీ జే ఎస్ ఎస్) జగిత్యాల జిల్లా కార్యవర్గం, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు పూల మొక్క ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం (టీజేఎస్ఎస్) జగిత్యాల జిల్లా ఇంచార్జి, టీ జే ఎస్ ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుల సంజయ్ రెడ్డి, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రాచమల్ల సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దారుకోట శేఖర్, ప్రధాన కార్యదర్శి ఆర్. రాజేందర్, సంయుక్త కార్యదర్శులు ముదాం శ్రీనివాస్, గిద్దె తిరుపతి, సిగిరి రాజరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జంగా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు లింగా వెంకటేశ్వర్ రెడ్డి, కాసిరెడ్డి నాగరాజు, ఏనుగుల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ కార్యక్రమం



**నేటి సాక్షి,గన్నేరువరం ( బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల పరిధిలోని చీమలకుంటపల్లి గ్రామంలో గురువారం డాక్టర్ సురేందర్, ఎల్ఎస్ఎ విజయ భాస్కర్ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టాల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సర్పంచ్ జంగిటి ప్రకాష్ పాల్గొని గొర్రెలకు నట్టాల నివారణ మందు వేశారు. అనంతరం మాట్లాడుతూ పశువులు ఆరోగ్యంగా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పశువుల ఆసుపత్రుల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. పాడి, గొర్రెలు, కోళ్ల రైతులు సీజనల్ వ్యాక్సిన్లు, నట్టాల నివారణ మందులు, లివర్, కాల్షియం టానిక్‌లను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రవళిక, తుమ్మ ప్రభాకర్, రాజయ్య, ఓఎస్ ఆంజనేయులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అజ్మీరా శ్యామ్ నాయక్‌కు సన్మానం



- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బీసీ సంఘం నాయకులు
- రూప్‌నార్ రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం

**నేటి సాక్షి - కొమరం భీమ్ ఆసిఫాబాద్** కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి గౌరవ శ్రీ అజ్మీరా శ్యామ్ నాయక్‌కి బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్‌నార్ రమేష్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆసిఫాబాద్‌లోని శ్యామ్ నాయక్ క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ గారిని శాలువాలతో సత్కరించి, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు నిర్వహించారు. వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని శ్యామ్ అన్నకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆసిఫాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది –శ్యామ్ నాయక్ ఈ సందర్భంగా అజ్మీరా శ్యామ్ నాయక్ గారు మాట్లాడుతూ, ఆసిఫాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అలాగే ఆసిఫాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.91 కోట్ల నిధులు విడుదల చేసినట్లు వెల్లడించారు. దళితులు, గిరిజనులు, బీసీలు, మైనారిటీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పనిచేస్తే సమానత్వం, సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని శ్యామ్ నాయక్ పేర్కొన్నారు.

### వివిధ సంఘాల నాయకుల పాల్గొనడం

ఈ కార్యక్రమంలో మాలి సంఘం నాయకులు, బీసీ సంఘ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యాయవాదులకు రక్షణ చట్టం రావాలి






- మన హక్కులు మనం కాపాడుకోకపోతే మనుగడ ప్రశ్నార్ధకమే...
- తెలంగాణ బార్ కౌన్సిల్ అభ్యర్థి వి.రఘునాథ్

**నేటి సాక్షి - జగిత్యాల (పూరెళ్ల బాపు):** న్యాయం కోసం చట్ట బద్ధంగా పోరాటం చేసే న్యాయవాదులకే రక్షణ లేకుండా పోయిందని, న్యాయ వాదుల రక్షణ చట్టం తీసుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని హై కోర్టు సీనియర్ న్యాయవాది, హై కోర్ట్ న్యాయవాదుల అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వి.రఘునాథ్ అన్నారు. తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులుగా పోటీ చేస్తున్న ఆయన గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని కోర్టుకు ఎన్నికల ప్రచారం నిమిత్తం విచ్చేశారు. జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాచకొండ శ్రీరాములు అధ్యక్షతన బార్ అసోసియేషన్ హాల్ లో ఆయన న్యాయవాదులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులతో పాటు జర్నలిస్టుల రక్షణ కోసం కూడా ప్రత్యేక చట్టాలు తీసుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం, కోర్టు లలో మౌలిక వసతుల ఏర్పాటు కోసం, న్యాయవాదుల, పౌరుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. న్యాయవాదుల కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఆరోగ్య భీమా, కనీస జీవిత బీమా పథకం అమలు అయ్యేలా పోరాటం చేస్తానని తెలిపారు. యువ న్యాయవాదులకు, మహిళా న్యాయవాదులకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కోర్టులలో తగు వసతుల ఏర్పాటుతో పాటు లైబ్రరీ లు ఏర్పాటు చేపిస్తామని పేర్కొన్నారు. న్యాయస్థానాలలో న్యాయ మూర్తులకు, న్యాయవాదులకు, కోర్టు లలో పని చేసే అధికారులు, సిబ్బందికి గల సమస్యలు, రాజ్యం పరంగా జరుగుతున్న తీర్పులపై పోరాటం చేద్దామన్నారు. తెలంగాణ బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పనులు, న్యాయ పోరాటం, హై కోర్టు తో సహా రాష్ట్రంలోని అన్ని కోర్టులలో గల సమస్యల పరిష్కారం కోసం, న్యాయవాదుల రక్షణ కోసం, న్యాయవాదుల హక్కుల సాధన కోసం, న్యాయ వృత్తికి సమాజంలో మంచి గుర్తింపు కోసం పోరాడుతూ అందరికీ అన్ని వేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని పేర్కొన్నారు. బార్ కౌన్సిల్ లో కూడా అనేక మార్పులు తీసుకొచ్చి, అందరికీ బార్ కౌన్సిల్ సేవలు అందించాలనే లక్ష్యం తోనే ఈ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్ లో సీనియర్ న్యాయవాదులతో పాటు యువ, మహిళా న్యాయవాదులకు, సరైన గౌరవం దక్కేలా కృషి చేస్తానని అభయమిచ్చారు. అనంతరం కోరుట్ల, మెట్పల్లి బార్ అసోసియేషన్ లలో కూడా ఆయన బృందంతో స్వయంగా కలిసి తోటి న్యాయవాదుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమావేశాలలో ఆయన మాట్లాడారు. జగిత్యాల, మెట్ పల్లి బార్ అసోసియేషన్ ల అధ్యక్షులు రాచకొండ శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి అందె మారుతి, బండ భాస్కర్ రెడ్డి, గోవిందుల రాజన్న, దామోదర్ రావు, బిరుదుల లక్ష్మణ్, కరవత్తుల భూమయ్య, భూమి రమణ, కందుకూరి కృష్ణా రెడ్డి, పాదం తిరుపతి, పాదం హారిక, పాదం రాజేందర్, క్యాస రఘునాథ్, ఉమా మహేష్, మల్లేష్, బొల్లె రాజన్న, పసునూరి శ్రీనివాస్ తదితరుల తో పాటు అనేక మంది న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**నేటి సాక్షి,గన్నేరువరం,బుర్ర అంజయ్య గౌడ్:** గన్నేరువరం మండల కేంద్రంలో సమ్మక్క సారలమ్మ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రోజున పోచమ్మ, ముత్యాలమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళలు పురవీధుల గుండా నెత్తిన బోనం ఎత్తుకొని శివసత్తుల పూనకాలతో అమ్మవారు ఆలయానికి చేరుకుని నైవేద్యం కళ్ళు శాఖ సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి


**కరీంనగర్:** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ ప్రీప్రైమరీ పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తిమ్మాపూర్ మండలం పర్లపల్లిలోని ప్రభుత్వ ప్రీప్రైమరీ పాఠశాలను గురువారం ఆమె సందర్శించి, ఉచిత యూనిఫాంలు, పుస్తకాలు, స్టేషనరీని అందజేశారు. శిక్షణపొందిన ఉపాధ్యాయులు, ప్రత్యేక సిలబస్‌తో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ప్రస్తుతం జిల్లాలో 33 ప్రీప్రైమరీ పాఠశాలలు పనిచేస్తున్నాయని తెలిపారు. అనంతరం ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో సంభాషించారు.




## సమ్మక్క సారలమ్మ జాతర వేలంపాట

**నేటి సాక్షి,గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల కేంద్రంలో ఈనెల 28 నుంచి నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతర వేలంపాటకి నేడు గన్నేరువరం గ్రామపంచాయతీలో సమ్మక్క సారలమ్మ కమిటీ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బోయిని పోచయ్య తెలిపారు. వేలం పాటలో బెల్లం (బంగారం)కొబ్బరికాయలు, కోళ్లు, పులిహోర లడ్డు, ఆట వస్తువులు బొమ్మలు, దుకోణాలకు వేలం వెయ్యనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వ్యాపారాలు సద్వినియోగం చేసుకోవాలని జాతర కమిటీ సభ్యులు కోరారు.

## సర్పంచుల సంఘం అధ్యక్షునిగా శ్రీనివాస్ గౌడ్



**నేటి సాక్షి చేవెళ్ల న్యూస్ :**చేవెళ్ల మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన గొల్లపల్లి గ్రామ సర్పంచ్ లంక శ్రీనివాస్ గౌడ్‌కి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గుండాల సర్పంచ్ నక్క బుచ్చిరెడ్డికి శుభాకాంక్షలు ప్రజా జీవితంలో ప్రజా సమస్యలు గ్రామ సమస్యలు పరిష్కరించడంలో అనునిత్యం వారికి అండదండగా ఉండాలని కోరుతున్న మిత్రుడు యం ప్రభు లింగం సిపిఐ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకుడు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యుడు చేవెళ్ల రంగారెడ్డి జిల్లా

# సిపిఐ ముగింపు సభను జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్**



**నేటి సాక్షి మంచిర్యాల:** చెన్నూర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సిపిఐ 1925 లక్నోలోని కాన్పూర్ లో ఆవిర్భవించి నేటికీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఘనత సిపిఐ దేశ స్వాతంత్రం మా జన్మ హక్కు అని పోరాడుతున్న ఎందరో యోధులు అమరులయ్యారు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి 4500 మంది ప్రాణ త్యాగాలు చేసి పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచిన పార్టీ సిపిఐ పార్టీ నిజాం నిరంకుశకు వ్యతిరేకంగా దొరల గడియలను బద్దలు కొట్టి దున్నేవాడికే భూమి అనే నినాదంతో ఆవిర్భవించి నేటికీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 18న తేదీన ఖమ్మం జిల్లాలో నిర్వహించే సిపిఐ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జోగుల మల్లయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు దాగ మల్లేష్ చెన్నూరు మండల కార్యదర్శి చీ సమ్మయ్య చెన్నూరు పట్టణ కార్యదర్శి సుంకరి చందు సిద్రాల నారాయణ శంకర్ తుమ్మ బానయ్య తిరుపతి జిల్లా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి దిశలో ఒక విప్లవాత్మక చట్టం

**నేటి సాక్షి : జోగులాంబ గద్వాల జిల్లా (కేటి దొడ్డి):** మండల కేంద్రంలో అధ్యక్షుడు జి.శ్రీపా దరెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథి బలిగెర శివారెడ్డి గారు హాజరై మాట్లాడుతూ ఈ చారిత్రాత్మక చట్టం గురించి గ్రామీణ ప్రాంతాల్లో గందరగోళాన్ని సృష్టించడానికి సామాన్య ప్రజలకు తప్పుదోవ పట్టించడానికి కాంగ్రెస్ మరియు ఇతర పాత్రిపక్ష పార్టీలు ప్రయత్నిస్తున్న చూస్తూనే ఉన్నాం ఈ నేపథ్యంలో కార్మికులకి రైతులు గ్రామీణ కుటుంబాలకు జీవితాలను మెరుగు పంచడానికి ఉద్దేశించిన ఈ చెడ్డగాన్ని సంబంధించిన వాస్తవాలు నిజమైన స్ఫూర్తి అసలు లక్షణాలను ప్రజలకు తెలియజేయడం మన కర్తవ్యం వికసిత్ భారత్ జీ రామ్‌జీ యోజన' గ్రామీణ ఉపాధిలో (ఎంజీఎన్‌ఆర్ఇజిఎస్) కంటే ప్రయోజనాత్మకమైన విప్లవాత్మక అడుగు అని తెలియచేశారు. ప్రయోజనాలు:100 రోజులకు బదులు 125 రోజులు ఖచ్చితంగా పని కల్పించే హామీ.. ఈ పని ద్వారా ప్రజలు తమ గ్రామాల్లోని ఉపాధి పొంది ఆర్థికంగా స్వావలంబన సాధించవచ్చు అని అన్నారు.. ఈ పథకం గ్రామీణ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం వలసలు తగ్గించడం మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.. గ్రామీణ స్తాయిలో ఉపాధి అవకాశాలను పెంచే ఈ పథకం పై విపక్షాలు విషం చిమ్మడం దురదృష్టకరం…రాజకీయ కారణాల వల్ల కాంగ్రెస్ పార్టీ, వారి మిత్ర పక్షాలు సృష్టిస్తున్న అపోహలను నమ్మవద్దని తెలియచేశారు.గాంధీ కలగన్న 'గ్రామ స్వరాజ్యం' మరియు 'రామరాజ్యం' అనే ఆశయాల కలయికతోనే కేంద్ర ప్రభుత్వం 'వి బి జి రాంజీ' కార్యక్రమాన్ని తీసుకువచ్చింది. ఈ పథకంలో 'రామ్' అనే పేరు ఉండటం చూసి కాంగ్రెస్ పార్టీ అనవసరంగా రాద్ధాంతం చేస్తోంది.గత 15 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకానికి కేవలం లక్ష కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. కానీ, మోదీ గారి నాయకత్వంలో గత 10 ఏళ్లలోనే 8 లక్షల కోట్ల రూపాయలను కార్మికుల సంక్షేమం కోసం వెచ్చించడం జరిగింది. రామ నామం పట్ల విద్వేషం మానుకుని, పేదల కోసం జరుగుతున్న ఈ అభివృద్ధిని గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఉమిత్యల చిన్న కర్రెప్పా, తిమ్మప్ప, ముంగిలి వేరేశ్, దేవేందర్ రెడ్డి,కృష్ణకాంత్,గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

# నిరసనను విజయవంతం చేయాలి

**నేటిసాక్షి, కరీంనగర్:** ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం చేపట్టనున్న నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట శ్యాంకుమార్ పిలుపునిచ్చారు. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలపాలని కోరారు. ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపునివ్వాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఓటుహక్కు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ప్రతాప్ రెడ్డి

**నేటిసాక్షి : జగదేవపూర్:** జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ బిఆర్ఎస్ సీనియర్ నేత కామల్ల భూమయ్య తమ్ముడు కామల్ల రామయ్య(31) గురువారం మధ్యాహ్నం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్, గజ్వేల్ బిఆర్ఎస్ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి తీగుల్ గ్రామానికి చేరుకొని రామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతి పట్ల ప్రగడ సానుభూతి వ్యక్తం చేసి సంతాపం తెలిపారు. రామయ్యకు భార్య ముగ్గురు కూతుర్లు ఉండగా వారిని ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ భూమయ్యను పరామర్శించి మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గుండా రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీలు కిరణ్ గౌడ్ కోటయ్య, బస్వాపూర్ సర్పంచ్ లోలోకర్ రెడ్డి, తిగుల్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు మల్లేశం, శ్రీరామ్ రెడ్డి, అశోక్, బిఆర్ఎస్ నాయకులు ఐలశీ, మహేష్, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎత్తిపోతలపై సీఎం స్పష్టమైన వైఖరి ప్రకటించాలి



- లేనిపక్షంలో ప్రత్యక్ష పోరాటం తప్పదు :
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య హెచ్చరిక
- రాయలసీమ లిఫ్ట్ పూర్తయ్యే వరకు ఉద్యమం కొనసాగిస్తాం

**నేటి సాక్షి । పాములపాడు:** రాయలసీమ ప్రాంత రైతాంగం పట్ల పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అన్యాయం చేయాలని చూస్తే ప్రతిఘటన తప్పదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య హెచ్చరించారు. ఇటీవల అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు-రాయలసీమ లిఫ్ట్‌ను తమ ఒత్తిడి మేరకే చంద్రబాబు నాయుడు ఆపారని చెప్పడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాయలసీమ రైతుల నోట్లో మట్టి కొట్టడమే లక్ష్యంగా కుమ్మక్కు రాజకీయాలు సాగుతున్నాయని, ఇది రాయలసీమ ప్రజలకు స్పష్టంగా అర్థమవుతోందని విమర్శించారు. తక్షణమే నిధులు విడుదల చేసి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని, లేనిపక్షంలో సీపీఐ ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతుందని స్పష్టం చేశారు.

## పోతిరెడ్డిపాడు-రాయలసీమ లిఫ్టులపై సీపీఐ బృందం పరిశీలన

గురువారం సీపీఐ రాష్ట్ర ప్రతినిధి బృందం పోతిరెడ్డిపాడు, రాయలసీమ లిఫ్ట్ పథకాలను పరిశీలించింది. ఈ పరిశీలన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. రామాంజనేయులు, రాష్ట్ర రైతు సంఘం గౌరవాధ్యక్షులు పి. రామచంద్రయ్య, కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి. మహేష్, కర్నూలు జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమకు దశాబ్దాలుగా సాగునీటి అన్యాయం

ఈ సందర్భంగా జి. ఈశ్వరయ్య మాట్లాడుతూ, రాయలసీమ ప్రాంతానికి దశాబ్దాలుగా సాగునీటి విషయంలో అన్యాయం జరుగుతుందని అన్నారు. కృష్ణ ట్రిబ్యునల్ ప్రకారం నీటి పంపకాలు జరగడం లేదని, ఏడాదిలో కేవలం 30 రోజులు వచ్చే వరద జలాలను కూడా రాయలసీమ వినియోగించుకునే హక్కు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

నలభై సంవత్సరాలుగా రాయలసీమలో ఆకలి కేకలు వినిపిస్తున్నాయని, రైతులు పంటలు పండక వ్యవసాయ కూలీలుగా మారుతున్నారని, లక్షలాది ఎకరాలు బీడు భూములుగా మారాయని పేర్కొన్నారు.

## పెండింగ్‌లోనే ప్రాజెక్టులు - నత్తనడక అభివృద్ధి

కేసీ కెనాల్, ఎస్ఆర్‌బీసీతో పాటు అనేక ప్రాజెక్టులు నేటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని విమర్శించారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో నీటి పంపకాల విషయంలో కొంత ముందడుగు పడినప్పటికీ, ప్రాజెక్టుల పురోగతి నత్తనడకన సాగుతోందన్నారు.రాయలసీమలో కొనసాగుతున్న తెలుగుగంగ, ఎస్ఆర్‌బీసీ, గాలేరు-నగరి, వెలుగొండ, గోరుకల్లు వంటి ప్రాజెక్టులకు పోతిరెడ్డిపాడు నీరే ఆధారమని, అలాంటి కీలక పథకాన్ని అడ్డుకోవడం అన్యాయమని అన్నారు.

## రాయలసీమకు ఎత్తిపోతల గుండెకాయ

ప్రస్తుత పరిస్థితుల్లో రాయలసీమ ఎత్తిపోతల పథకం రాయలసీమకు గుండెకాయ అని పేర్కొన్నారు. నీటిని రాజకీయ క్రీడగా మార్చుకుంటే పాలకులు రాయలసీమ ద్రోహులుగా మిగులుతారని చంద్రబాబును హెచ్చరించారు. అమరావతి, పోలవరం తప్ప రాయలసీమ రైతులు, ప్రజల బాధలను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వేల కోట్ల రూపాయలను అమరావతి పేరుతో వృథా చేస్తున్నారని విమర్శించారు. ఇదే పరిపాలన కొనసాగితే రాయలసీమ ప్రజాగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తూ, అన్ని ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

## పాల్గొన్న నాయకులు

ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మునియప్ప, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య, రఘురామమూర్తి, రమేష్ బాబు, మోటరాముడు, నాగరాముడు, సమితి సభ్యులు ప్రతాపు వెంకటశివుడు, మజీద్, మురళీధర్, ధనుజయ, స్థానిక మండల నాయకులు మక్బూల్ బాషా, సలీం బాషా, నరసింహ, శీను, రమణ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసం కోసం క్రీడలు..

**నేటి సాక్షి తిరుపతి శ్రీరంగరాజపురం:** మానసిక ఉల్లాసం కోసం క్రీడలు అని పారిశ్రామికవేత్త సంపత్ కుమార్ అన్నారు గురువారం ఎస్ఆర్ పురం మండలం మర్రిపల్లి గ్రామంలో ఎం పి ఎల్ 2 క్రికెట్ టోర్నమెంటు ను సీఐ హనుమంతప్ప, ఎస్సై సుమన్ తాసిల్దార్ లోకనాథ పెల్లె పారిశ్రామికవేత్త సంపత్ కుమార్ సాఫ్టేర్ బాలు ప్రారంభించారు అనంతరం కొంతసేపు క్రీడాకారులతో క్రికెట్ ఆడారు ఈ సందర్భంగా సిఐ హనుమంతప్ప మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటమి సహజంగా తీసుకోవాలి గొడవలకు ఆటంకాలు కలిగించరాదని క్రీడాకారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ గ్రూప్ అధినేత ప్రసాద్, బిజెపి ఇంచార్జ్ రాజేంద్రన్ నగరి నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు కేకే రజినీకాంత్ ఏకాంబర కుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ షణ్ముగం,మునిరాజా, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ తిరుమల, ఉదయ్ యువత అధ్యక్షుడు చంద్రబాబు రెడ్డి జీవన్ రెడ్డి మైనారిటీ నాయకులు ఖాదర్ బాషా మాబు బాషా టిడిపి నాయకులు గల్లా రాజ్ కుమార్, దాము జనార్దన్ రెడ్డి నరసింహారెడ్డి దొరస్వామి మర్రిపల్లి క్రికెట్ టీం కెప్టెన్లు మహేష్ ప్రణయ్ టీం సభ్యులు పాల్గొన్నారు



# లండన్‌లో ఎంబీఏ పట్టా పొందిన ముత్యంపేట యువతి..

**నేటి సాక్షి మెట్ పల్లి:** మల్లాపూర్ మండలం ముత్యం పేట గ్రామానికి చెందిన గోడిసేల నరేష్, సునీత దంపతుల రెండో కుమార్తె గోడిసేల నీరూప మొదటి నుండి చదువులో ముందుండేది, తండ్రి నరేష్ ఉపాధి నిమిత్తం దుబాయ్ లో ఉంటున్నాడు. అయన కృషితో కుమార్తెను 10వ తరగతి వరకు మెట్ పల్లి పట్టణంలో చదువుకున్న నీరూప ఇంటర్మీడియట్ నిజామాబాద్ లో పూర్తి చేసిన ఆ యువతి డిగ్రీ మాత్రం హైదరాబాద్ లో పూర్తి చేసి తరువాత పై చదువుల కోసం యూనివర్సిటీ ఆఫ్ లండన్ కి ప్రయత్నం చేయడంతో మొదటి ప్రయత్నంలోనే ఆమె సిటు దక్కించుకొని నిన్న బుధవారం లండన్ లోని యూనివర్సిటీ ప్రతినిధుల చేతుల మీదుగా పట్టా స్వికరించడంతో నీరూప కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.



# ఫలించిన మహారాజ్ ధర్నా



- విద్యార్థులకు రక్షిత తాగునీటి సదుపాయంపై మండల పరిషత్ పాలకుల హామీ
- తక్షణ చర్యలకు దిగిన యంత్రాంగం

**నేటి సాక్షి జగిత్యాల :** ఒక లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర (MaaBhoomiRathaYatra)లో భాగంగా జగిత్యాల జిల్లాలో కొనసాగుతున్న యాత్ర సందర్భంగా నేడు బుగ్గారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు కనీస తాగునీటి సదుపాయం కూడా లేని దుస్థితిని గమనించిన బీసీ–ఎస్సీ–ఎస్టీ రైట్స్, రాజ్యాధికార సాధన జేఏసీ చైర్మన్ డా. విశారాధన్ మహారాజ్ అక్కడికక్కడే ధర్నాకు దిగారు.

### ధర్నాతో కదిలిన అధికారులు

డా. విశారాధన్ మహారాజ్ చేపట్టిన ధర్నాకు స్పందించిన స్థానిక యంత్రాంగం హుటాహుటిన పాఠశాలకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ, ఎంపీడీఓ, ఎంపీఓ సెక్రెటరీ, ఎస్ఐ తదితర అధికారులు పాల్గొని పరిస్థితిని పరిశీలించారు. తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారంగా పైప్‌లైన్ సరిచేయడానికి జేసీబీని తెప్పించి పనులు ప్రారంభించారు.

### మినరల్ వాటర్ హామీ

ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థులకు ఇకపై ప్రతిరోజూ మినరల్ వాటర్ సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల ఆరోగ్య భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని స్పష్టం చేశారు.

### ఎమ్మెల్యే హామీ

స్థానిక ఎమ్మెల్యే గారు కూడా ఫోన్ ద్వారా డా. విశారాధన్ మహారాజ్‌తో మాట్లాడి, పాఠశాలలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

### ప్రజా సమస్యలపై రాజీ లేని పోరాటం

ఈ సందర్భంగా డా. విశారాధన్ మహారాజ్ మాట్లాడుతూ, "విద్యార్థులకు తాగునీరు వంటి మౌలిక సదుపాయం కల్పించకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యం. ఇలాంటి సమస్యలపై రాజీ లేకుండా పోరాటం కొనసాగిస్తాం" అని స్పష్టం చేశారు. డా. విశారాధన్ మహారాజ్ ధర్నాతో విద్యార్థుల సమస్యకు వెంటనే పరిష్కారం దొరకడం పట్ల గ్రామస్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# క్రీడల్లో ప్రతిభ కనబరచాలి

- పల్లెగడ్డ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ఘనంగా ముగింపు
- గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధానం
- మొదటి బహుమతి రూ.80,000
- రెండో బహుమతి రూ.40,000



**నేటి సాక్షి నారాయణపేట(ఇమామ్ సాబ్):** జాతీయ స్థాయి క్రీడల్లో క్రీడాకారులు తమ ప్రతిభను చాటాలని నారాయణపేట జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధి పల్లెగడ్డ గ్రామం వద్ద నిర్వహించిన పల్లెగడ్డ ప్రీమియర్ లీగ్ PPL) క్రికెట్ పోటీలు ఘనంగా ముగిశాయి. ఈ క్రికెట్ పోటీలను సూర్యచంద్ర ఫౌండేషన్ చైర్మన్ ఎస్. సూర్యమోహన్ రెడ్డి, మరికల్ ప్రతిభ పాఠశాల చైర్మన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో గత నెల ప్రారంభించారు. ఈ టోర్నీలో దాదాపు 8 జట్లు పాల్గొనగా, ఫైనల్ మ్యాచ్‌లో లక్ష్మణ్ లెవెన్ టీమ్ మరియు నారి ఫ్లోరింగ్ టీమ్ మధ్య ఉత్కంఠభరిత పోటీ జరిగింది. ఈ పోటీలో లక్ష్మణ్ లెవెన్ టీమ్ విజేతగా నిలిచింది.

### బహుమతుల పంపిణీ

విజేతగా నిలిచిన లక్ష్మణ్ లెవెన్ టీమ్‌కు రూ. 80,000 నగదు బహుమతి, రన్నరప్‌గా నిలిచిన నారి ఫ్లోరింగ్ టీమ్‌కు రూ. 40,000 నగదు బహుమతిలను కుంభం శివకుమార్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యమోహన్ రెడ్డి, హనుమంత్ రెడ్డి పాల్గొన్నారు.

### ప్రోత్సాహక వ్యాఖ్యలు

ఈ సందర్భంగా కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులు ఎదిగి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలి. ఇలాంటి టోర్నీలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయి"అని అన్నారు.

### హాజరైన వారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరన్న, మరికల్ గ్రామ సర్పంచ్ గుప చెన్నయ్య, మరికల్ ఎస్సై రాములు, ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, టైసన్ రాఘవేంద్ర, గోవర్ధన్, రామకృష్ణ, పి. రఘు, ఎల్. రాములు, నాగరాజు, బొంత మొగులయ్య, అంజి, విష్ణు, వీర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ చైర్మన్‌గా కవ్వంపల్లి



- మర్యాదపూర్వకంగా భేటీ అయిన డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి
- గద్వాల్ రాజకీయ పరిస్థితులపై విస్తృత చర్చ

**నేటి సాక్షి । జోగులాంబ గద్వాల జిల్లా:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి చెందిన ఎస్సీ సెల్ చైర్మన్‌గా నియమితులైన మానకొండూరు శాసనసభ్యులు శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ గారిని జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎం. రాజీవ్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా భేటీ అయి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి సత్యనారాయణ గారికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ బాధ్యతాయుతమైన పదవిలో ఆయన అనుభవం, నిబద్ధతతో ఎస్సీ వర్గాల అభివృద్ధి, హక్కుల పరిరక్షణకు మరింత బలం చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

### రాజకీయ అంశాలపై చర్చ

ఈ సమావేశంలో గద్వాల్ జిల్లాలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, కేడర్‌ను మరింత చురుకుగా చేయడం, ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పాత్ర వంటి అంశాలపై ఇరువురు నేతలు మరియు హాజరైన ఇతర నాయకులు విస్తృతంగా చర్చించారు.

### సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబాటు

ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి గారు మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సామాజిక న్యాయం, సమానత్వం, వెనుకబడిన వర్గాల సాధికారతకు కట్టుబడి ఉంది. ఎస్సీ సెల్ చైర్మన్‌గా కవ్వంపల్లి సత్యనారాయణ నియామకం ఆ దిశలో మరో కీలక అడుగు"అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- ఎంపీడీవో వేముల సుమలత

**నేటి సాక్షి, ధర్మారం:** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల పరిషత్ నూతన ఎంపీడీవో గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వేముల సుమలత మండల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్, స్థానిక మంత్రి ఆదేశాల మేరకు మండలాన్ని అభివృద్ధి చేయడానికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఇటీవల సర్పంచ్ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారానికి దిశా నిర్దేశం చేశారన్నారు. ప్రతి గ్రామంలో సమస్యల పరిష్కారానికి సర్పంచులు ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారం కోసం తీర్మానాలు చేస్తున్నారని ఆ దిశగా పరిష్కారం చేయడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. త్వరలో సర్పంచులు, వార్డు సభ్యులకు వేరు వేరుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, వారి విధుల గురించి వివరించనున్నట్లు పేర్కొన్నారు. కొన్ని గ్రామాలను ఇప్పటికే సందర్శించానని, మిగతా గ్రామాలను కూడా సందర్శించి సమస్యలు తెలుసుకుంటానని పేర్కొన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలు తన దృష్టికి తీసుకు వస్తే గ్రామ పంచాయతీ కార్యదర్శుల ద్వారా పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పల్లా చిత్రపటానికి పాలాభిషేకం



**నేటి సాక్షి, చేర్యాల:** ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డికీ కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు.చేర్యాల పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువు అభివృద్ధి పనులకు మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేపించినందుకు సంతోషం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు చేర్యాల పట్టణంలో పెద్ద చెరువును సందర్శించారు చెరువు కట్ట పై అభివృద్ధి పనులను పరిశీలించారు అనంతరం బిఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ అమృత్ పథకంలో భాగంగా చెరువు కట్ట స్థిరీకరణ చెరువు చుట్టూ రేలింగ్, లైటింగ్, వాకింగ్ ట్రాక్, చైన్ మెష్ ఫెన్సింగ్ మరియు సుందరీ కరణ పనులు త్వరలోనే పనులు పూర్తి అయి త్వరలోనే పూర్తిస్థాయిలో పట్టణ ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు అలాగే చేర్యాల పట్టణాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అభివృద్ధి చేస్తుంటే ఇక్కడ ఉండే స్థానిక కాంగ్రెస్ నాయకులు తమ వల్లే ఈ పనులు వచ్చాయని ప్రజలను మోసం చేసే తీరుగా వ్యవహరిస్తున్నారన్నారు అలాగే ఏ స్కీం ఎక్కడుందో ఎలా అమలు అవుతుందో ఇక్కడున్న కాంగ్రెస్ నాయకులకు తెలియకపోగా మా వల్లే అభివృద్ధి జరుగుతుందని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇకనైనా ఇలాంటి అసత్య ప్రచారాలను ప్రక్కన పెట్టి పట్టణంలో జరగబోవు అభివృద్ధికి తోడ్పడాలని చెప్పుకొచ్చారు. లేకుంటే రానున్న మున్సిపల్ ఎలక్షన్లలో ప్రజలే మీకు తగిన గుణపాఠం చెప్తారన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు చేర్యాల పట్టణ అధ్యక్షులు ముస్తాల నాగేశ్వరావు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంకు శ్రీధర్ రెడ్డి, మేడిశెట్టి శ్రీధర్, నిమ్మ రాజివ్‌రెడ్డి, మంగోలు చంటి, శివ అంజయ్య,యాట యాదగిరి,మంచాల కొండయ్య ఇన్నారెడ్డి,తిరుపతి, యాట బిక్షపతి పచ్చిమడ్ల బాచి, అమర్ తదితర టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## కోడిపందెంల స్థావరంపై పోలీసుల దాడులు

మరికల్ ఎస్సై రాము



**నేటి సాక్షి, నారాయణపేట, (ఇమామ్ సాబ్):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని చిత్తనూర్ గ్రామ శివారులో గురువారం సాయంత్రం కొంతమంది డబ్బులు పందెం పెట్టుకుని కోడిపందాలు ఆడుతుండగా నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్, మరికల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 19 మందిని పట్టుకొని వారి వద్ద నుండి 3 కోడిపుంజులను, 14 ద్విచక్ర వాహనాలను, 15వేల రూపాయలను, 16 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించి గేమింగ్ ఆక్ట్ పై 19 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మరికల్ ఎస్సై రాము తెలిపారు. మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా కోడిపందాలు ఆడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## పాఠశాలను సందర్శించిన తనిఖీ బృందం



**నేటి సాక్షి, ఎండపల్లి:** ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను విస్తృత తనిఖీలతో సరైన గాడిలో పెట్టాలని ఉద్దేశంతో జిల్లా విద్యాశాఖ ఉపాధ్యాయులతో ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసింది. కాగా మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ప్రత్యేక పరిశీలక బృందం నోడల్ అధికారి అబ్దుల్ హమీద్ ఆధ్వర్యంలో బృందం సందర్శించడం జరిగింది. దీంట్లో పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథక అమలు, విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన విద్య, పాఠశాలలో నిర్వహిస్తున్న సైన్స్ ప్రయోగాలు, గ్రంథాలయ నిర్వహణ తీరును పరిశీలించారు. అదేవిధంగా ఉపాధ్యాయుల యొక్క బోధన శైలిని బృంద సభ్యులు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసి, నిర్మాణాత్మక సూచనలు చేశారు. మధ్యాహ్నం నోడల్ అధికారి అబ్దుల్ హమీద్ తమ పరిశీలనలో గమనించిన అంశాలను ప్రత్యేక ఉపాధ్యాయ సమావేశంలో వివరిస్తూ.. పాఠశాల ఆవరణ ఆహ్లాద వాతావరణంతో విద్యార్థులకు అనుకూలమై ప్రశాంతంగా ఉందన్నారు. ఉపాధ్యాయుల పనితీరు, వివిధ రికార్డుల యొక్క నిర్వహణ, విద్యార్థుల పఠనం తీరు బాగున్నాయని, ప్రత్యేకించి మధ్యాహ్న భోజనశీ రుచికరంగా నాణ్యత ప్రమాణాలతో కూడుకొని ఉందన్నారు. రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు అందరూ ఉన్నత శ్రేణిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కని మార్గదర్శనం చేయాలని సూచించారు. ఈ బృంద పరిశీలనలో తనిఖీ సభ్యులు విజయ్, చుక్కయ్య, మండల విద్యాధికారి, సముద్రాల హరికృష్ణ, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విద్యా సంస్థలలో చిత్రలేఖన ప్రదర్శన



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి:** మండలంలోని విజయవాడలో గల విజయ వాణి విద్యా సంస్థలలో ,చిత్రలేఖన ప్రదర్శన నిర్వహించారు మూర్తి కార్యక్రమాన్ని ప్రారంభించారు, చిత్రలేఖకుడు బాలాజీ ఆధ్వర్యంలో విద్యార్థులు వేసిన చిత్రలేఖనులను దాదాపు 6వేల ప్రింట్లను ప్రదర్శనకు పెట్టారు. ఈ ప్రదర్శనను చూసేందుకు విద్యార్థులు ఆసక్తి కనబరిచారు, విద్యార్థులు చిన్నతనం నుంచి చిత్రలేఖనంపై శ్రద్ధ చూపితే భవిష్యత్తు బాగుంటుందని . ఈ సందర్భంగా నా యుని చంద్రశేఖర్ మూర్తి అన్నారు ఈ కార్యక్రమంలో విజయ వాణి విద్యా సంస్థల ప్రతినిధులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఘోర రోడ్డు ప్రమాదం..

**నలుగురు బిబిఏ విద్యార్థులు మృతి...**

**రంగారెడ్డి జిల్లా, మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదం.**

**బర్త్డే పార్టీకి వెళ్ల తిరిగి వస్తుండగా ప్రమాదం...**





**నేటి సాక్షి, శంకర్ పల్లి;** రంగారెడ్డి జిల్లా, మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో నలుగురు విద్యార్థులు మృతి చెందారు. మోకిల పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. శంకర్ పల్లి మండల పరిధిలోని దొంతాన్ పల్లి ఐసిఎఫ్ ఏఐ యూనివర్సిటీలో చదువుకుంటున్న ముగ్గురు విద్యార్థులు, ఎంజిఐటి కళాశాలకు చెందిన ఒకరు స్పోర్ట్స్ కారులో కోకాపేట్‌లో బర్త్డే వేడుకలకు వచ్చారు. పార్టీ అనంతరం వారిని ఎంజీఐ విద్యార్థి రోహిత్ డ్రాప్ చేయడానికి వచ్చాడు. కారు అదుపుతప్పి మిర్జాగూడ గేటు వద్ద అర్ధరాత్రి చెట్టును ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. మరొక విద్యార్థిని గాయపడగా ఆమెను చికిత్స నిమిత్తం పోలీసులు ఆసుపత్రికి తరలించారు. మృతులు సూర్య తేజ(20), సుమిత్(20), నిఖిల్(18), రోహిత్(20)గా గుర్తించారు, నక్షత్ర(20) తీవ్రంగా గాయపడడంతో ఆమెను చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. రోహిత్ వారిని డ్రాప్ చేయడానికి వచ్చి ఉండొచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పార్లమెంటరీ కార్యదర్శికి సన్మానం



**నేటి సాక్షి తిరుపతి :** చిత్తూరు జిల్లా అధ్యక్షుడిగా షణ్ముఖ రెడ్డి,తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం గ్రామానికి చెందిన చెరుకుల పరందామ యాదవ్ జిల్లా టీ.డి.పి పార్టీ జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శిగా గురువారం తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేశారు ఈ సందర్భంగా తిరుపతి రూరల్ మండలానికి చెందిన తెలుగుదేశం దేశం నాయకులు వారికి పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువకప్పి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా పరంధామయాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకం వుంచి నాకు ఈ పదవి అప్పగించిన చంద్రగిరి నియోజకవర్గ శాసన సభ్యులు పులివర్తి నానికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులతో కలిసి తెలుగు దేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు ఈ సన్మాన కార్యక్రమంలో పార్టీ నాయకులు ఊరిబిండి మునిశేఖర్ చంద్ర శేఖర్ కామసాని నరసింహారెడ్డి, శ్యామ్ బాబులు పాల్గొన్నారు

## సీఐకి జన్మదిన శుభాకాంక్షలు



**నేటి సాక్షి, కొమురం భీమ్ ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ టౌన్ సీఐ గౌరవ శ్రీ బాలాజీ వరప్రసాద్‌ని నాయకులు మర్యాదపూర్వకంగా కలసి, హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ సేవలను ప్రశంసిస్తూ, ప్రజల భద్రత కోసంవారు చేస్తున్న కృషిని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వైద్యం చేయనివ్వరా



- పార్టీ ఫండ్ పేరుతో సిపిఎం నాయకులు బెదిరింపులు
- అక్షర హాస్పిటల్ ఎండి డాక్టర్ సంతోష్ కుమార్

**చేర్యాల,నేటి సాక్షి:** చేర్యాలలో అక్షర హాస్పిటల్ నెలకొల్పి పేద ప్రజలకు సేవ చేస్తూ నిరంతరం వైద్య వృత్తికి అంకితమైన తనపై స్థానిక సిపిఎం నాయకులు ఆముదాల మల్లారెడ్డి పార్టీ ఫండ్ ఇవ్వాలని ఇబ్బందులకు గురి చేస్తున్న విషయం పై గత కొన్ని రోజుల క్రితం స్థానిక పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వగా సిపిఎం నాయకులు తనపై బెదిరింపు కేసులు పెట్టారని ఈ విషయంపై స్థానిక సిపి దృష్టికి తీసుకెళ్లగా విచారణ చేపట్టి అందులో తనపై ఎలాంటి నేరం రుజువు కాకపోవడంతో సిపిఎం నాయకులు ఎలాగైనా తనపై కక్ష సాధింపు చర్యలు సాధించాలనే క్రమంలో కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామంలో ఆర్ఎంపీ డాక్టర్ పాడిబెట్టి నర్సింహులుపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, బాధితులు కోరడంతో కారణాలు తెలుసుకోవడం కోసం గ్రామస్తులను కలువగా వారు తెలిపిన వివరాల ప్రకారం ఆర్ఎంపీ పట్టపగలే మద్యం సేవించి రోగులను చూస్తున్నాడని, సులభంగా నయమయ్యే వ్యాధులను కూడా తీవ్రత ఎక్కువగా ఉందని రోగులను భయభ్రాంతులకు గురిచేస్తూ కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేసి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నాడని బాధితులు,గ్రామస్తులు తెలిపారు. ఇదే విషయంపై సంబంధిత జిల్లా మెడికల్ అసోసియేషన్ కి తెలుపగా వారు పలు విషయాలపై ఎంక్వేరీ చేసి సంబంధిత ఆర్ఎంపీ డాక్టర్ పై చర్యలు తీసుకున్నారు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్నా ఆర్ఎంపి డాక్టర్ స్థానిక సిపిఎం నాయకులను కలవడంతో సోషల్ మీడియాలో అక్షర హాస్పిటల్ డాక్టర్ సంతోష్ కుమార్ పై తప్పుడు ప్రచారం చేశారు. ఇప్పటికైనా నేను ఏ ఒక్క ఆర్ఎంపీ డాక్టర్ ని మా ఆసుపత్రికి పేషెంట్లను పంపమని గాని, పేషెంట్లను పంపిస్తే పర్సంటేజ్ ఇస్తా అని ఎక్కడైనా ఎవరు ముందైనా అన్నట్టు నిరూపిస్తే అక్షర హాస్పిటల్ భవనాన్ని మున్సిపల్ అధికారులకు అప్పగిస్తానని. ఈ నాలుగు మండలాల ప్రజలకు చేతులు జోడించి నమస్కరించి ఈ ప్రాంతం నుండి వెళ్ళిపోతానని సవాల్ చేశారు. ఈ నాలుగు మండలాల ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ నిమిత్త ఫీజులతో వైద్యం చేస్తూ వారి మనసులలో స్థానాన్ని ఏర్పరచుకున్నానని అలాంటి తనపై ఈ విధంగా ప్రచారం చేయడం ఎంత వరకు సమంజసమో వారికే తెలియాలి. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు సంబంధించిన ఆర్ఎంపీ డాక్టర్లు పాల్గొని అక్షర హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్ సంతోష్ కుమార్ తమకు ఇలాంటి ఇబ్బందులను గాను, పేషెంట్లను వారి ఆసుపత్రికి పంపమని ఇప్పటివరకు చెప్పలేదని తెలిపారు

# బిఆర్ఎస్ జెండా ఎగరాలి...



- మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం
- ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

**నేటి సాక్షి, శంకర్ పల్లి:** రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ శంకర్‌పల్లి లోని అన్ని వార్డుల్లో పోటీ చేసిసత్తా చాటాలని, బి ఆర్ ఎస్ శ్రేణులకు మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో గురువారం శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలోని సిటిజన్ గార్డెన్స్ లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడి రాబోయే ఎన్నికల కోసం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ జెండా ఎగరవేయడం లక్ష్యంగా కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందించి, ప్రజల ముందు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టాలని, బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో మంచి సానుకూలత ఉందని, అది ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రుజువు అయిందని గుర్తుచేసారు. ఏటువంటి ప్రలోభాలకు, బెదిరింపులకు భయపడవద్దని, ఎన్నికలను ఎదుర్కోవడానికి నాయకులకు, కార్యకర్తలకు తాము అండగా ఉంటామని తెలిపారు. బిఆర్ ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలు ఇంటింటికి చేరాయని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత హామీలను, వాటిని కప్పి పుచ్చుకోవడానికి ఆడుతున్న నాటకాలను ఏండగట్టారు. కాబట్టి బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలు నిశ్చయంగా ముందుకు వస్తారని పేర్కొన్నారు. శంకర్‌పల్లి మున్సిపాలిటీని బిఆర్ఎస్ వశం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ధర్మాన్నగారి గోవర్ధన్ రెడ్డి, నర్సింలు, మాజీ కౌన్సిలర్ పార్శి బాలక్రిష్ణ, బి ఆర్ ఎస్ శంకర్‌పల్లి మండల అధ్యక్షులు గడిచర్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్, అడ్వకేట్ ఉపేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఏజాస్, మహేందర్ రెడ్డి, మల్లా రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, ప్రభు గౌడ్, నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, శంకర్, సంజీవ్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించొద్దు

- రెవెన్యూ సమస్యలపై తాసిల్దార్లు సీరియస్‌గా దృష్టి పెట్టాలి
- భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ క్లినిక్ : జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

**నేటి సాక్షి, తిరుపతి:** భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చే పేద ప్రజలను రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిప్పించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తాసిల్దారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్ అనంతరం వచ్చిన అర్జీలపై కలెక్టర్ మాట్లాడారు. భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ క్లినిక్ విధానాన్ని ప్రవేశపెట్టిందని, అందువల్ల అర్జీదారులను కార్యాలయాల చుట్టూ తిరగబెట్టకుండా బాధ్యతతో పరిష్కారం చూపాలన్నారు.

### చంద్రగిరి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి

తిరుపతి జిల్లాలో అత్యధికంగా రెవెన్యూకు సంబంధించిన అర్జీలు చంద్రగిరి నియోజకవర్గం నుంచే వస్తున్నాయని, అందుకే ఈ నియోజకవర్గానికి ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ రెవెన్యూ క్లినిక్‌లో మొత్తం 751 అర్జీలు అందాయని వెల్లడించారు.

### మండలాల వారీగా వచ్చిన అర్జీలు:

రామచంద్రపురం - 216
తిరుపతి రూరల్ - 202
పాకాల రూరల్ - 110
చంద్రగిరి రూరల్ - 106
చిన్న గొట్టిగల్లు రూరల్ - 65
ఎర్రవారిపాలెం రూరల్ - 52

ఈ అర్జీల్లో ఎక్కువగా మండల స్థాయిలో పరిష్కరించవలసిన సమస్యలే ఉన్నాయని పేర్కొన్నారు.

### భూ సమస్యలపై జాగ్రత్తగా పరిశీలన అవసరం

వెబ్‌ల్యాండ్ సవరణలు, మ్యుటేషన్, అసైన్‌మెంట్ భూములు, సర్వే బౌండరీలు వంటి అంశాల్లో సూక్ష్మంగా పరిశీలించి న్యాయంగా పరిష్కారం చూపాలని కలెక్టర్ సూచించారు. కొన్నిసమస్యలు తక్షణమే పరిష్కారమవుతాయని, మరికొన్ని సమస్యలకు కొంత సమయం పడుతుందని, వాటిపై నిరంతరం దృష్టి పెట్టాలన్నారు.

### రెవెన్యూ శాఖపై ప్రజల నమ్మకం కాపాడాలి

రెవెన్యూ శాఖపై ప్రజల్లో నమ్మకం తగ్గకుండా అధికారులు బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన అర్జీదారులకు సమస్యను స్పష్టంగా వివరించి, నిర్దేశిత గడువులో పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది పెట్టరాదన్నారు. రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసే




సమయంలో, వివరాలు సరిగా ఉన్నాయా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించి అందజేయాలన్నారు.

### నిషేధిత భూములపై కీలక చర్య

ఈ కార్యక్రమంలో నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను జిల్లా కలెక్టర్ రైతులకు అందజేశారు.

### హాజరైన అధికారులు

ఈ కార్యక్రమంలో డీఆర్ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్రరెడ్డి, సుధారాణి, రోస్మాండ్, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, ఏడీ సర్వేయర్ అరుణ్‌కుమార్, అన్ని మండలాల తాసిల్దారులు, సంబంధిత రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటికి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి.



- ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ కరుణాకర్
- తాగునీటి సరఫరాపై గ్రామాలలో ఆర్డబ్ల్యూఎస్ అధికారుల పరిశీలన

**నేటి సాక్షి,నల్లబెల్లి.:** మిషన్ భగీరథ నీటి సరఫరా 15 రోజులుగా నిలిచిపోయిన నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ – మిషన్ భగీరథ వరంగల్ సర్కిల్ ఎస్.ఇ కర్ణాకర్ సంబంధిత గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు. గురువారం నల్లబెల్లిలో తాగునీటి సరఫరా పరిస్థితిని ప్రత్యేకంగా పరిశీలించిన ఆయన వాటర్ ట్యాంకులను సందర్శించి నీటిని విడుదల చేయించి స్వయంగా పరిశీలించారు. పాలేరు నుంచి వచ్చే మిషన్ భగీరథ నీటిలో అంతరాయం కారణంగా 17 మండలాలకు సరఫరా నిలిచిందని, ప్రత్యామ్నాయ తాగునీటి వనరులద్వారా నీటిసరఫరా జరుగుతోందా లేదా అన్నదానిపై గ్రామగ్రామాన తనిఖీలు జరుగుతున్నాయని తెలిపారు. నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో నీటి సరఫరా కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ దేవేందర్ రెడ్డి, పంచాయతీ పాలకవర్గం, సిబ్బంది, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మిషన్ భగీరథ మెయింటెనెన్స్‌లో అవినీతి విచారణకు కాంగ్రెస్ డిమాండ్ నల్లబెల్లిలో మూడు నెలలుగా మిషన్ భగీరథ తాగునీటి సరఫరా లేకున్నా, మెయింటెనెన్స్ పేరుతో నిధులు దుర్వినియోగం చేస్తున్నారని కాంగ్రెస్ నల్లబెల్లి గ్రామపార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ ఆరోపించారు. గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన డిమాండ్ చేశారు.